www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

సంపుటి : 17 | సంచిక : 144 | శుక్రవారం 10.07.2026 | ఎడిటర్ : కొమరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-

విలేకరులు కావలెను

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039



## అధికారం రుచి చూడాలనే ఆరాటం..

### దొంగ తాళం చెవులు అడిగినట్టే

- కాళేశ్వరం చుట్టూ ముదిరిన రాజకీయ పోరు
- కేటీఆర్, హరీశ్ వ్యాఖ్యలకు పొంగులేటి కౌంటర్
- 'దొంగ తాళం చెవులు అడిగినట్టే' అంటూ ఎద్దేవా
- బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి విమర్శలు
- కాళేశ్వరం అంశంపై కాంగ్రెస్-బీఆర్ఎస్ మాటల యుద్ధం
- వారం రోజులు, మూడు నెలల వ్యాఖ్యలపై స్పందన
- రైతుల నీటి సమస్యపై రాజకీయ వేడి

పెండింగ్ కమిషన్ల కోసమేనా పదవి?

03

## తాగునీటికి తిప్పలు తప్పవా?




- అల్పపీడనాల ప్రభావంతో తెలంగాణకు వర్షాల కొరత
- రిజర్వాయర్లలోకి నిలిచిపోయిన నీటి ప్రవాహాలు
- తాగునీటి కోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ
- నీటి ఎద్దడిపై అత్యవసర యాక్షన్ ప్లాన్
- ప్రైవేట్ బోర్‌బావులను అద్దెకు తీసుకునే యోచన
- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు సిద్ధం
- మిషన్ భగీరథ సేవలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- వర్షాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ
- రైతులకు సాగు.. ప్రజలకు తాగునీటి ఆందోళన

05




# నగరంలో కాలుష్యానికి బ్రేక్

## బెస్ట్ లివింగ్ సిటీగా హైదరాబాద్

జాతీయ జీడీపీలో 10 శాతం వాటా లక్ష్యం

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ విజన్

- ప్రీమియర్ ఎనర్జీస్ నూతన కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం
- దేశంలోనే ఉత్తమ పారిశ్రామిక విధానం తెలంగాణదే
- కాలుష్య నియంత్రణకు కీలక నిర్ణయం
- ఔటర్ రింగ్ రోడ్ అవతలికి పరిశ్రమల తరలింపు
- ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య కొత్త పారిశ్రామిక వాడలు
- రీజనల్ రింగ్ రోడ్ అవతల అగ్రి ఎకానమీ అభివృద్ధి
- మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నుంచి పాఠాలు నేర్చుకుంటాం
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ అభివృద్ధి
- పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యం
- పరిశ్రమలకు తగ్గట్టుగా యువతకు శిక్షణ

03

### ఢిల్లీ, బెంగళూరు, చెన్నై నుంచి పాఠాలు నేర్చుకుంటాం

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నివాస యోగ్యమైన నగరంగా (బెస్ట్ లివింగ్ సిటీ) తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని సీతారాంపూర్‌లో 'ప్రీమియర్ ఎనర్జీస్' సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన నెక్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్స్ తయారీ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు.



### మూసీ పునరుజ్జీవన పనులకు గ్రీన్ సిగ్నల్..

మూసీ పునరుజ్జీవనానికి తొలి అడుగు
రూ.7,345 కోట్లకు పరిపాలనా అనుమతులు
మూసీ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్
ప్రయారిటీ జోన్లలో పనులకు ప్రభుత్వం ఆమోదం
హిమాయత్‌సాగర్-బాపూఘాట్ స్ట్రెచ్ అభివృద్ధి

02

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### ఎన్ని సమస్యలు ఉన్నా రైతు భరోసా ఇచ్చాం..



ఆరుతడి, పప్పుధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలి

బీఆర్ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ

- ఖమ్మంలో మెగా రైతు మేళాకు ఘన ప్రారంభం
- భట్టి, తుమ్మల చేతుల మీదుగా రైతు మేళా ప్రారంభం
- ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన
- రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రాక
- ఎల్‌నినో ప్రభావం.. పంటల ఎంపికలో జాగ్రత్తలు
- రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ: తుమ్మల

03

## కాంగ్రెస్ పని అయిపోయింది..



### సర్వేల్లో బీఆర్ఎస్‌కు 78 సీట్లు ఖాయం

### సర్వేల భయంతోనే సీఎం అడ్డగోలు మాటలు

- కాంగ్రెస్ పతనం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది
- సీఎం సొంత సర్వేపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని ఆరోపణ
- ఇప్పటికిప్పుడు ఎన్నికలైతే బీఆర్ఎస్‌కు 78 సీట్లు
- కేసీఆర్‌ను మళ్లీ సీఎం కావాలని ప్రజల ఆకాంక్ష

03

తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ పతనం దాదాపు ఖాయమైపోయిందని, రాష్ట్రంలో ఆ పార్టీ పని ఇక అయిపోయినట్లేనని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశా-రు. హైదరాబాద్ జిల్లా పార్టీ నేతలతో జరిగిన ముఖ్యమైన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సగం పదవీ కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే తన పరిపాలన, నాయకత్వంపై ఒక విస్తృతమైన సొంత సర్వే చేయించుకున్నారని కేటీఆర్ వెల్లడించారు. ఆ సర్వేలో ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత చాలా స్పష్టంగా వ్యక్తమైందని ఆయన పేర్కొన్నారు.

# ఆంబోతులు.. అడ్డగాడిదల్లా అడ్డుకుంటారా?

## బీఆర్ఎస్ ఖాతాలో అవినీతి సొమ్ము




పార్టీ పేరు ఏదైనా ప్రజల ఆశీర్వాదం ఉండాలి

ఈనెల 20 నుంచి రామగుండంలో నిరవధిక దీక్ష

- కేటీఆర్, హరీశ్‌పై ఆరోపణలకు సమాధానం చెప్పాలి
- బీఆర్ఎస్ సోషల్ మీడియాకు కవిత హెచ్చరిక
- రూ.188 కోట్లతో పత్రిక కొనుగోలు చేశారని కేటీఆర్‌పై ఆరోపణ
- ప్రజల మద్దతుతోనే అధికారంలోకి వస్తాం
- ప్రజా సమస్యలు మరిచిన బీఆర్ఎస్ నాయకత్వం
- అవినీతిపరులను కాపాడుతున్నారని విమర్శలు
- కాళేశ్వరం అవినీతికి హరీశ్ రావే కారణం: కవిత
- బీఆర్ఎస్ ఖాతాలో రూ.1,400 కోట్లపై విచారణ కోరిన కవిత

02

బీఆర్ఎస్ పార్టీని జోడెద్దుల్లా నడపాల్సిన కేటీఆర్, హరీశ్ రావు దున్నపోతుల్లా ప్రజల సమస్యలను మర్చిపోయి అవినీతి అంశాలు అవినీతి పరులను కాపాడటమే పనిగా పెట్టుకున్నారని కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్యమాకారుల గురించి మొన్న పోరాటం చేస్తే నన్ను ఆపడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామా చేశారన్నారు. నన్ను ఆపడానికి అవసరం అయితే కాంగ్రెస్, అవసరం అయితే బీజేపీతో జతకట్టడం ఏంటి పార్టీకి ఓ విధానం ఉండదా అని నిలదీశారు. ఎవరి వల్ల అవినీతి జరిగిందో ఆ గుంటనక్కను...



## బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు

- పోక్సో కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు
- షరతులతో బెయిల్ ఇచ్చిన తెలంగాణ హైకోర్టు
- రూ.1 లక్ష చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశం
- 49 రోజుల తర్వాత బెయిల్ లభించిన భగీరథ

05

## కాకరేపుతున్న 'వరంగల్' వార్

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.. పీసీసీ చీఫ్

- కాంగ్రెస్‌లో ముదిరిన 'వరంగల్ వార్'
- కొండా సురేఖ-కడియం శ్రీహరి మధ్య వివాదం
- పీసీసీ చీఫ్‌ను కలిసిన మంత్రి కొండా సురేఖ
- కడియం తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సురేఖ
- దేవాదాయ శాఖ సమీక్షపై ప్రోటోకాల్ ఉల్లంఘన ఆరోపణ
- కడియంపై క్రమశిక్షణ చర్యలు కోరిన మంత్రి
- సీఎం రేవంత్‌కు ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు

03



పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే చర్యలు

# ఆంబోతులు.. అడ్డగాడిదల్లా అడ్డుకుంటారా?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** బీఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే ప్రజా సమస్యలపై పోరాటంలో మాతో పోటీ పడాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చాలెంజ్ చేశారు. నేను పార్టీ పెట్టుకుంటే ఎలాంటి భయం లేదని చెప్పిన బీఆర్ఎస్.. ఇప్పుడు ఎందుకు చాటుమాటుగా ఈసీకి ఫిర్యాదులు చేస్తోందని ప్రశ్నించారు. మా పార్టీకి సంబంధించిన న్యూస్ కవరేజ్ చేస్తున్న పత్రికలు, టీవీలకు హరీశ్ రావు, కేటీఆర్ ఫోన్ చేసి అడ్డుకుంటున్నారని ఇంత సిగ్గులేని వ్యవహారం ఎందుకని నిలదీశారు. ఓ ఆడబిడ్డగా ప్రజల మధ్యకు నేను ధైర్యం వెళ్తుంటే ఆంబోతుల్లా.. అడ్డగాడిదల్లా నా కాళ్లలో ఎందుకు కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన కవిత.. ఏనాటికైనా నేను తిరిగి బీఆర్ఎస్ లోకి వస్తానని చాటుమాటుగా ఆ పార్టీ నేతలు చెబుతున్నారని కానీ నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్‌లో నేను కలిసేది లేదు ఆ పార్టీతో జతకట్టేదే లేదని స్పష్టం చేశారు.

**పార్టీ పేరు ఏదైనా ప్రజల ఆశీర్వాదం ఉండాలి:**

మా పార్టీ పేరు తెలంగాణ రక్షణ సేన అని మేము పెట్టుకున్నది కాదని ఈసీ మాకు పంపిన ఐదు పేర్లలో వచ్చిందేనన్నారు. ఈ పేరును పోగొట్టేందుకు బీఆర్ఎస్ చాలా ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. అయితే దేవుడు, న్యాయం నా పక్షాన ఉందని అంతిమంగా విజయం నాదే అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏ పేరు వచ్చినా ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. నేను అడిగి ప్రశ్నలకు నేను కేటీఆర్, హరీశ్ రావుపై చేసిన ఆరోపణలకు బీఆర్ఎస్ ఇప్పటి వరకు ఎందుకు సమాధానం చెప్పలేని ప్రశ్నించారు. తల్లీ, చెల్లి అనే సంస్కారం లేకుండా అడ్డమైన కామెంట్స్ చేస్తే చూస్తూఊరుకోమని బీఆర్ఎస్ సోషల్ మీడియాను హెచ్చరించారు. దమ్ముంటే ముఖం చూయించి మాట్లాడాలని బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఉన్నది ఎవరో తమకు తెలుసన్నారు. అతి చేస్తే కాళ్లు విరగొడతామని వార్నింగ్ ఇచ్చారు. ఇటీవలే కేటీఆర్ రూ.188 కోట్లతో ఓ ఇంగ్లీశ్ న్యూస్ పేపర్ ను కొనుగోలు చేశారని ఆరోపించారు. ప్రజల మెచ్చితే అధికారంలోకి వస్తామని ప్రతిపక్షంలో ఉంటే అధికారం లేదని ఇంట్లో ఉండబోమన్నారు.

**ఆ పార్టీ జన్మలో బాగుపడదు:**

బీఆర్ఎస్ పార్టీని జోడెద్దుల్లా నడపాల్సిన కేటీఆర్, హరీశ్ రావు దున్నపోతుల్లా ప్రజల సమస్యలను మర్చిపోయి అవినీతి అంశాలు అవినీతి పరులను కాపాడటమే పనిగా పెట్టుకున్నారని కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను ఉద్యమకారుల గురించి మొన్న పోరాటం చేస్తే నన్ను ఆపడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామా చేశారన్నారు. నన్ను ఆపడానికి అవసరం అయితే కాంగ్రెస్, అవసరం అయితే బీజేపీతో జతకట్టడం ఏంటి పార్టీకి ఓ విధానం ఉండదా అని నిలదీశారు. ఎవరి వల్ల అవినీతి జరిగిందో ఆ గుంటనక్కను ముందు పెడుతున్న బీఆర్ఎస్ ఈ జన్మలో బాగుపడదని అధికారంలోకి రాదన్నారు. కేసీఆర్‌కు అవినీతి మరకలు అంటించింది సరిపోవడం లేదని మరో మూడు నెలలు ఇరిగేషన్ మంత్రి అడుగుతున్నావా అని హరీశ్ రావును ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి అవినీతి మరక అంటడానికి, కాళేశ్వరంలోపూర్తిగా అవినీతికి కారణం హరీశ్ రావు అని ఆరోపించారు.

**బీఆర్ఎస్ ఖాతాలో అవినీతి సొమ్ము:**

బీఆర్ఎస్ పార్టీ బ్యాంకు ఖాతాలోఉన్న రూ.1400 కోట్లు క్విడ్ ప్రోకో ద్వారా వచ్చాయని ఆ నిధులపై విచారణ జరిపి ఉద్యమకారులు, అమలవీరుల కుటుంబాలకు పంచాలని కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల ఆస్తి రూ. 800 కోట్లు ఫీనిక్స్ అనే సంస్థను పెంచి పోషించింది కేటీఆర్, హరీశ్ రావు కాదా అని నిలదీశారు. ఎవడు వాడు ఫీనిక్స్ వాడు.. తెలంగాణోడా.. ఆంధ్రోడా? ఎందుకని అతనికి తెలంగాణ భూములను అతనికి పంచిపెడుతున్నారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే ఇప్పుడున్న ప్రభుత్వం డోర్లు తెరిచి అదే అవినీతి కొనసాగిస్తోందన్నారు. జాతీయ పార్టీలకు తెలంగాణ, ఆంధ్ర అనే ఫీలింగ్ ఎందుకు ఉంటుంది? తెలంగాణ భూములు కాపాడాలనే ఆలోచన ఆ పార్టీలకు ఎందుకు ఉంటుందన్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 33 లక్షల టన్నుల కలపను ఫీనిక్స్ సంస్థ కొట్టేస్తే కేవలం 10 కేసులు పెట్టి ఊరుకున్నారన్నారు. మేము అధికారంలోకి వచ్చాక కేసీఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ఇచ్చిన తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం, ధార్మిక భూములన్నీంటిపై రివ్యూ చేసి కక్కిస్తామన్నారు.

**ఈనెల 20 నుంచి రామగుండంలో నిరవధిక దీక్ష:**

సింగరేణి బాయి బాటలో భాగంగా కార్మికులతో మమేకమవుతున్నట్లు కవిత చెప్పారు. సింగరేణిలో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యం దృష్టి సారించాలన్నారు. తెలంగాణ హక్కుగా ఉన్న బొగ్గు బ్లాక్‌లు కేంద్రంలోని బీజేపీ వైఖరి వల్ల ప్రైవేట్‌పరం అవుతున్నాయని కవిత విమర్శించారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం డిపెండెంట్లపై స్పష్టత ఇవ్వకపోతే ఈనెల 20 నుంచి రామగుండంలో నిరవధిక దీక్ష చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు.



## మూసీ పునరుజ్జీవన పనులకు గ్రీన్ సిగ్నల్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** మూసీ పునరుజ్జీవన పనులకు సంబంధించి తెలంగాణ సర్కార్ తొలి అడుగు వేసింది. ఈ ప్రాజెక్టు పరిధిలోని ప్రయారిటీ స్ట్రెచెస్ అయిన జోన్-1A, జోన్-1B పరిధిలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రూ.7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఈ బడ్జెట్‌లో భూసేకరణ ఖర్చులు మాత్రం చేర్చలేదు. జోన్ 1A పరిధిలో హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు, జోన్ 1B పరిధిలోని ఉస్మాన్‌సాగర్ (గండిపేట) నుంచి బాపూఘాట్ వరకు అభివృద్ధి పనులు కొనసాగుతాయి.

**ఏడీబీ నుంచి భారీ రుణం..**

మూసీ పునరుజ్జీవానికి భారీ ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధులను ప్రభుత్వం రెండు విధాలుగా సమర్చుకోనుంది. మొత్తం రూ.7,345.12 కోట్లలో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ.4,500 కోట్ల భారీ రుణాన్ని తీసుకోనున్నారు. మిగిలిన రూ.2,845.12 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే గ్రాంట్ రూపంలో భరించనుంది. ఈ ప్రాజెక్టు పనులను పూర్తిగా ఈపీసీ మోడ్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియాతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం తదుపరి చర్యలు తీసుకోనుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో హైదరాబాద్ రూపురేఖలను మార్చే మూసీ సుందరీకరణ పనులు త్వరలోనే మరింత వేగవంతం కానున్నాయి.

# 1,500 కండక్టర్ పోస్టులు..!

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో ఖాళీగా ఉన్న 1,500 కండక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నియామకాలను ఆర్టీసీ యాజమాన్యమే నేరుగా చేపట్టనుండగా, చాలా ఏళ్ల తర్వాత శాశ్వత ప్రాతిపదికన కండక్టర్ పోస్టుల భర్తీ జరగనున్నాయి.

**రాత పరీక్ష లేకుండానే:**

ఈ నియామకాలలో మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. అభ్యర్థులకు ఎలాంటి రాత పరీక్ష నిర్వహించరు. పదో తరగతి (SSC)లో సాధించిన మార్కుల శాతాన్ని ఆధారంగా తీసుకుని.. ప్రభుత్వం అమలు చేస్తున్న రోస్టర్ విధానం, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయం.

**తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో శాశ్వత ప్రాతిపదికన కండక్టర్ పోస్టులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. గత కొన్నేళ్లుగా పదవీ విరమణలతో ఖాళీలు పెరుగుతున్నప్పటికీ.. హైదరాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాల్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే సేవలు నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం శాశ్వత నియామకాలకు అనుమతి ఇవ్వడంతో ఉద్యోగార్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

**నోటిఫికేషన్‌కు సాంకేతిక అడ్డంకి:**

అయితే అధికారిక నోటిఫికేషన్ విడుదలకు ముందు ఒక సాంకేతిక సమస్యను పరిష్కరించాల్సి ఉంది. గతంలో ఎస్ఎస్‌సీ బోర్డు మార్కుల విధానాన్ని అమలు చేయగా, ఆ తర్వాత కొంతకాలం GPA గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇటీవల మళ్లీ మార్కుల విధానాన్ని కొనసాగిస్తోంది. దీంతో దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల్లో కొందరికి మార్కులు, మరికొందరికి GPA గ్రేడింగ్ మాత్రమే ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గ్రేడింగ్ విధానాన్ని మార్కుల శాతంగా ఎలా మార్చాలి? రెండు విధానాల అభ్యర్థులను సమానంగా ఎలా అంచనా వేయాలి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు ఎస్ఎస్‌సీ బోర్డుకు లేఖ రాశారు.

**క్లారిటీ కోసం ఎదురుచూపు:**

గ్రేడింగ్ విధానాన్ని మార్కుల శాతంగా మార్చే ప్రక్రియపై ఎస్ఎస్‌సీ బోర్డు నుంచి మార్గదర్శకాలు అందిన వెంటనే అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ తర్వాత దరఖాస్తుల స్వీకరణ, ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది.

# బీబీనగర్ ఎయిమ్స్ దేశంలోనే అత్యుత్తమ వైద్య కేంద్రంగా ఎదుగుతుంది

**యాదాద్రి భువనగిరి,ఫ్లాష్ ఇండియా :**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్‌లో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, లక్ష్మణ్, ఎయిమ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రులు బీబీనగర్ ఎయిమ్స్‌లోని అన్ని భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, బీబీనగర్ ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యుత్తమ'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' గా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణం రూ.1,000 కోట్ల వ్యయంతో కొనసాగుతోందని, ఇప్పటివరకు 87 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం 24 విభాగాలు పనిచేస్తుండగా, ఇప్పటికే రెండు ఎంబీబీఎస్ బ్యాచ్‌లు విద్యాభ్యాసం చేస్తున్నాయని వెల్లడించారు.బీబీనగర్ ఎయిమ్స్‌లో రోజుకు సుమారు 1,800 మంది ఓపీ రోగులకు వైద్య సేవలు అందుతున్నాయని, అత్యవసర వైద్య సేవలతో పాటు అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. టెలీమెడిసిన్ సేవలను కూడా విజయవంతంగా అందిస్తున్నామని, ఇప్పటికే లక్ష మందికి పైగా ప్రజలు ఈ సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. పరిశోధన రంగానికి కేంద్ర ప్రభుత్వం రూ.64 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ప్రస్తుతం 128 పరిశోధన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. వెయ్యికి పైగా పరిశోధనా పత్రాలు (పబ్లికేషన్స్) వెలువడటం సంస్థ పురోగతికి నిదర్శనమని అన్నారు. దేశంలో తొలిసారిగా బీబీనగర్ ఎయిమ్స్‌లో కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే 547 వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేశామని వివరించారు.దేశంలో ఎయిమ్స్‌ల అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ, 20వ శతాబ్దంలో ఢిల్లీలో ఒక్క ఎయిమ్స్ మాత్రమే ఉండేదని, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి హయాంలో మరో ఐదు ఎయిమ్స్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. 2014లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 23 కొత్త ఎయిమ్స్‌లకు శ్రీకారం చుట్టిందని, వాటిలో ఇప్పటికే 14 పూర్తి కాగా, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తి స్థాయిలో బోధనా సిబ్బంది అందుబాటులో ఉందని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో ఆరోగ్య రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. ఢిల్లీ ఎయిమ్స్ ఈ స్థాయికి చేరుకోవడానికి 20 సంవత్సరాలు పట్టిందని, అదే స్థాయి అభివృద్ధిని బీబీనగర్ ఎయిమ్స్ చాలా వేగంగా సాధిస్తోందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎయిమ్స్ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.




**లోపలికి రావడానికి కార్యకర్తల అత్యుత్సాహం...**

బీబీనగర్ ఎయిమ్స్‌లో కేంద్ర మంత్రి జేపీ నడ్డా పర్యటన సందర్భంగా బీజేపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. మంత్రి నడ్డా లోపలికి వచ్చే సమయంలో కార్యకర్తలు కూడా లోపలికి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకొచ్చారు. అయితే అందరికీ లోపలికి అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో కొంతమంది కార్యకర్తలు తీవ్ర స్థాయిలో అత్యుత్సాహం ప్రదర్శించారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు కూడా కార్యకర్తల గుంపులో చిక్కుకున్నారు. అయినప్పటికీ కార్యకర్తలు ఒక్కసారిగా లోపలికి చొచ్చుకెళ్లారు. ఈ తోపులాటలో ఇద్దరు గన్‌మెన్‌లు కిందపడగా, అక్కడ ఏర్పాటు చేసిన పూల మొక్కలు ధ్వంసమయ్యాయి. అలాగే లోపల నేలపై ముగ్గుతో అలంకరించడంతో, దానిపై కాలు జారి కొందరు కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు కూడా కిందపడ్డారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు తీవ్రంగా శ్రమించారు.

# వేలాది కళ్ళల్లో వెలుగులు నింపుతూ..







**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** తలకొండపల్లి మండల కేంద్రం లోని దేవకి ఫంక్షన్ లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరం లో ఆరు రోజులుగా విజయవంతం గా నడుస్తుంది. కంటి శిబిరాన్ని 5,200 మందికిపైగా సందర్శించగా, 3,170 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని. 2,038 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 180 మంది కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారని తెలిపారు, మూడురోజులుగా " 98 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి అయ్యినట్లు తెలిపారు. రేపటితో ముగియనున్న ఉచిత కంటి పరీక్షలు, ఆదివారం వరకు కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతాయి అన్నారు.ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు & టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో.ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిచే తలకొండపల్లిలోని శ్రీ దేవకి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఆరవ రోజుకు చేరుకుని ప్రజల నుంచి అపూర్వ స్పందనతో గ్రామీణ ప్రాంత ప్రజలకు విజయవంతంగా సేవలను అందిస్తున్నారు,శిబిరం సేవలు విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు,పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి చికిత్సలను వాయిదా వేయాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో శంకర నేత్రాలయ నిపుణులచే ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్ లో ఈ సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు,కంటి చూపు అనేది ప్రతి మనిషి జీవితంలో అత్యంత విలువైన వరమని, ఒక వ్యక్తికి చూపు తిరిగి రావడం అంటే ఆ కుటుంబమంతటికీ కొత్త జీవితాన్ని అందించినట్లేనని అన్నారు,ఈ శిబిరం ద్వారా వేలాది మంది ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడం, వేలాది మందికి కంటి అద్దాలు అందించడం, వందలాది మందిని శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేయడం ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని చెప్పారు.శంకర నేత్రాలయ వైద్యులు అత్యున్నత ప్రమాణాలతో చికిత్సలు అందిస్తున్నారని, ఇప్పటికే 98 మంది పేషెంట్లకు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తయ్యాయని తెలిపారు, శస్త్రచికిత్సల అనంతరం పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని కూడా వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని,ఈ శిబిరానికి ప్రజలు చూపిస్తున్న అపూర్వ ఆదరణ తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొంటూ,ప్రతి ఒక్కరికీ అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు,భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సేవల రంగాల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు,శిబిరానికి ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు, రేపటితో ఉచిత కంటి పరీక్షలు ముగియనున్నందున ఇంకా పరీక్షలు చేయించుకోని వారు తప్పకుండా శిబిరానికి రావాలని విజ్ఞప్తి చేస్తూ అలాగే కంటి శుక్లాల శస్త్రచికిత్సలు ఆదివారం వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈరోజు (ఆరవ రోజు దాదాపు 1,000 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు, 650 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, 430మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, 38 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు, మూడవ రోజు కొనసాగిన కంటి శుక్లాల ఆపరేషన్లలో మరో 34 మంది పేషెంట్లకు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేశారు, శిబిరాన్ని సందర్శించిన

**పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ**

గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తిగా ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం నిజంగా అభినందనీయమైన విషయమని పేర్కొన్నారు,సాధారణంగా కంటి శస్త్రచికిత్సలకు వేలాది రూపాయలు ఖర్చవుతుండగా, ఈ శిబిరంలో ఎలాంటి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు, ఉచిత కంటి అద్దాలు, అవసరమైన వారికి కంటి శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం ఎంతో గొప్ప సేవ అని కొనియాడారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజాసేవను బాధ్యతగా భావిస్తూ నిరంతరం ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని,ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు, ఈ కార్యక్రమంలో. వెంకట్రావ్ పేట్ సర్పంచ్ ఉమ్మడి మహేష్, గట్టిప్పలపల్లి సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్,గౌరిపల్లి సర్పంచ్ కళ్యాణ్ నాయక్,ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రాములు,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి,రాజేంద్ర రెడ్డి,మురళీ గౌడ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,విజయ్ కుమార్,రఘు, యాదయ్య,మల్లేష్, శ్రీపతి, శేఖర్, శ్రీను,భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి 7730032999 flashindiadaily@gmail.com

# రోడ్డెక్కి కొట్టుకుంటే చులకన అవుతాం..



**సూర్యాపేట,ఫ్లాష్ ఇండియా :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ఇరు వర్గాల నేతల కొట్లాటపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. రొడెక్కి కొట్టుకుంటే చులకన అవుతామని కార్యకర్తలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని నూతన మండల అధ్యక్షుల నియామకం విషయంలో చెలరేగిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. ఈ క్రమంలో నిన్న జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో పార్టీ సీనియర్లు, ఎమ్మెల్యే మందుల సామేల్ అనుచరులు పరస్పరం దాడులకు దిగారు. ఈ ఘటనలో వాహనాలు ధ్వంసం కావడంతో పాటు పోలీసులు సహా పలువురు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్ర కాంగ్రెస్ లో తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో తాజాగా ఎంపీ చామల ఓ వీడియోను రిలీజ్ చేశారు.

**మందుల సామేల్‌కు వ్యతిరేకం కాదు:**

కార్యకర్తలం అందరం కలిసి ఈ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నామని పరిస్థితులను అర్థం చేసుకోవాలని కార్యకర్తలను చామల కిరణ్ కుమార్ కోరారు. నాకు, ఎమ్మెల్యే మందుల సామేల్ ఎలాంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేదని కార్యకర్తలే మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని గెలిపించారన్నారు. వ్యక్తిగతంగా నేను ఏ వ్యక్తిని మండల అధ్యక్షుడిగా, సహకార సంఘాలకో ప్రమోట్ చేయమని రెకమండేషన్ చేయలేదు. మందుల సావే-ుల్‌కు సైతం తాను మొదటి నుంచి ఇదే చెప్పానన్నారు. దేవుడి దయతో, ప్రజలు ఆశీర్వదాంతో మేమిద్దరం ప్రజాప్రతినిధులం అయ్యాం. కాబట్టి ప్రజాస్వామ్యంలో స్థానిక నాయకులకే అవకాశం ఇచ్చి వారు ఎవరిని ఎన్నుకుంటే వారికే సర్పంచ్ అభ్యర్థులుగా, మండల అధ్యక్షులుగా, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, పీఏసీఎస్ వంటి పదవులకు అవకాశం ఇద్దామని చెప్పానన్నారు. అంతే తప్ప నేను ఏ నాడు మందుల సామేల్ కు ఆయన తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకం కాదన్నారు.

**నా ఉద్దేశం అది కాదు:**

తాను విదేశాల్లో ఉన్నప్పుడు మండల అధ్యక్షుల నియామకంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ తనకు ఫోన్ చేయడంతో పాటు బహిరంగంగా మాట్లాడటంతో తానే పీసీసీ చీఫ్‌కు, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. తాను రాసిన లేఖలో నియమించిన మండల అధ్యక్షులను తొలగించాలని ఎక్కడా కోరలేదని, కేవలం నిర్ణయం వెల్లడిని ఆపాలని మాత్రమే కోరానన్నారు. మండల నేతలందరినీ పిలిచి మాట్లాడుదామనే కోరినట్లు చెప్పారు. అంతే తప్ప నేను మందుల సామేల్ నిర్ణయానికి తాను వ్యతిరేకం కాదన్నారు. అందరం సమిష్టిగా నిర్ణయం తీసుకుంటే పార్టీ క్యాడర్ అంతా ఏకతాటిపై ఉంటుందనే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. ఈ విషయాన్ని మందుల సామేల్ కు కూడా చెప్పానని అంతే తప్ప ఇందులో ఏ కులానికో ఏ మతానికో, ఏ వర్గానికో అన్యాయం చేయడాలనే ఆలోచన తనకు లేదన్నారు. మనల్ని గెలిపించిన నాయకులను మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. మాపై ఎంతో నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు. ఎన్నో మంచి పనులు చేయాల్సి ఉంది. పార్టీ పదవుల కోసం రోడ్లెక్కి కొట్టుకోవడం వల్ల మనపై ప్రజల్లో మనపై నమ్మకం సన్నగిల్లుతుందని అందుకే సంయమనం పాటించాలన్నారు. అధిష్టానం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఒక వేళ పార్టీ నిర్ణయం నచ్చకుంటే ప్రజాస్వామ్యబద్ధంగా చర్చించుకుందామని పిలుపునిచ్చారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ఖమ్మం,ఫ్లాష్ ఇండియా :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకరతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ మెగా రైతు మేళా ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.మెగా రైతు మేళా ప్రాంగణంలోనే శుక్రవారం మధ్యాహ్నం రైతు ఆశీర్వాద సభ నిర్వహించనున్నారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ అభివృద్ధి చర్యలపై సీఎం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతోందని, రైతులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు.తక్కువ కాలంలో దిగుబడి వచ్చే పంటలు, ఆరుతడి పంటలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు, రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఆ నీరు ఇవాళ లేదా రేపటిలోగా వైరా రిజర్వాయ-ర్‌కు చేరుతుందని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని మొక్కజొన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరడంతో రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు చేపట్టినట్లు తెలిపారు. ప్రకృతి, కేంద్ర ప్రభుత్వ సహకారం పూర్తిస్థాయిలో లేకపోయినా రైతుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. కేంద్రం నుంచి అవసరమైన ఎరువులు సాధించామని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు టెక్నాలజీ వినియోగిస్తూ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అలాగే వర్షాల సమాచారాన్ని కూడా సాంకేతికత ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని వెల్లడించారు.సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పనిచేయడం లేదని విమర్శించే వారికి లెక్కలతో సహా సమాధానం చెబుతామని అన్నారు. రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ, కడెం వంటి ప్రాజెక్టులు ఇప్పటికీ బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టుల పరిస్థితి రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు గత ప్రభుత్వాలు తగిన నీటి వనరులు అందించలేదని, ఆ విషయాన్ని చరిత్రతో సహా నిరూపిస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రజలను మాటలతో మోసం చేసే పార్టీ అని, 2023 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు జిల్లాల పర్యటనలు చేస్తూ విమర్శలు చేస్తున్నప్పటికీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

# నగరంలో కాలుష్యానికి బ్రేక్..

**సీతారాంపూర్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నివాస యోగ్యమైన నగరంగా (బెస్ట్ లివింగ్ సిటీ) తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని సీతారాంపూర్‌లో 'ప్రీమియర్ ఎనర్జీస్' సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన నెక్స్ట్-జెన్ సోలార్ మాడ్యూల్స్ తయారీ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2034 నాటికి 1 మిలియన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనను లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మారుస్తామని భరోసా ఇచ్చారు. దేశ సమగ్ర జీడీపీలో ఏకంగా 10 శాతం వాటా ఒక్క తెలంగాణ నుంచే ఉండేలా తాము టార్గెట్ సెట్ చేసుకున్నట్లు సీఎం ప్రకటించారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక విధానం (ఇండస్ట్రియల్ పాలసీ) దేశంలోనే అత్యుత్తమమైనదని ఆయన కొనియాడారు.

**నగరంలో కాలుష్యానికి బ్రేక్..**

కాలుష్య రహిత హైదరాబాద్ కోసం త్వ-రలోనే పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలించబోతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. "కోర్ అర్బన్ ఏరియాను డెవలప్ చేయడానికి ప్రత్యేక పాలసీని తీసుకొచ్చాం. పరిశ్రమలకు ఔటర్ రింగ్ రోడ్ అవతల భూములు కేటాయిస్తాం. ఔటర్ రింగ్ రోడ్ , రీజనల్ రింగ్ రోడ్ ల మధ్య ఉన్న ఖాళీ ప్రదేశాల్లో పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తాం. అలాగే రీజనల్ రింగ్ రోడ్ అవతల అగ్రి ఎకానమీని డెవలప్ చేస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదిని కూడా పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. దేశంలోని ఇతర మెట్రో నగరాల పరిస్థితులను ఉదాహరిస్తూ ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం కారణంగా స్కూళ్లకు, ఆఫీసులకు సెలవుల ఇవ్వాల్సిన దుస్థితి వచ్చిందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల అక్కడ ఇలాంటి సమస్యలు వచ్చాయని గుర్తుచేశారు. బెంగళూరులో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య, చెన్నైలో నీటి కొరత వంటి అనేక ఇబ్బందులు ఉన్నాయని.. వాటన్నింటి నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా హైదరాబాద్‌ను డెవలప్ చేస్తున్నామని చెప్పారు. ప్రకృతి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే దేశంలోని కొన్ని నగరాల్లో ఆర్టిఫిషియల్ ఆక్సిజన్ తయారు చేసుకోవాల్సిన పరిస్థితులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**యువత కోసం స్కిల్ యూనివర్సిటీ..**

భూములిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు రాష్ట్రంలో కేవలం పరిశ్రమలు తీసుకురావడమే కాకుండా, వాటిలో స్థానిక యువతకు ఉద్యోగాలు వచ్చేలా నైపుణ్యాభివృద్ధి కోసం 'స్కిల్ యూనివర్సిటీ'ని నెలకొల్పుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాలేజీల నుంచి బయటకు వచ్చే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేలా ప్రయత్నాలు ముమ్మరం చేశామన్నారు. సీతారాంపూర్లో పరిశ్రమల స్థాపనకు సహకరించిన స్థానిక ప్రజలకు ఈ సందర్భంగా సీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ ఈ రోజు ఇంత పెద్ద పరిశ్రమ ఏర్పాటు అయింది. గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజలు చేసిన భూ త్యాగాల వల్లే ఔటర్ రింగ్ రోడ్, పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చాయి. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# హరీష్ రావు మీద కేసీఆర్‌కు నమ్మకం లేదు..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ఇరిగేషన్ (సాగునీటి) రంగంపై మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా చేసిన విమర్శలపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ ఘాటుగా స్పందించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. హరీష్ రావు వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. సాగునీటి రంగంలో హరీష్ రావు పెద్ద నిష్ణాతుడైనట్లు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. "ఇరిగేషన్లో హరీష్ రావు అంత నిష్ణాతుడే అయితే, గత ప్రభుత్వంలో ఆయన మామ కేసీఆర్ ఆ శాఖ నుంచి ఎందుకు తొలగించారు? హరీష్ రావు పనితీరుపై కేసీఆర్‌కు ఏమాత్రం నమ్మకం లేకనే ఆయనను నీటి పారుదల శాఖ మంత్రి పదవి నుంచి రాత్రికి రాత్రే తీసేశారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**సరైన సమయంలో పూర్తి సమాధానం చెప్తా..**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా హరీష్ రావు ప్రెజెంటేషన్లు ఇస్తున్నారని మంత్రి మండిపడ్డారు. హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు, చూపించిన గణాంకాలకు తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆయన చేసిన ప్రతి విమర్శకు, ఆరోపణకు తాము సరైన సమయంలో, తగిన ఆధారాలతో సహా పూర్తి సమాధానం చెప్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పని అయిపోయింది..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ పతనం దాదాపు ఖాయమైపోయిందని, రాష్ట్రంలో ఆ పార్టీ పని ఇక అయిపోయినట్లేనని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ జిల్లా పార్టీ నేతలతో జరిగిన ముఖ్యమైన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సగం పదవీ కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే తన పరిపాలన, నాయకత్వంపై ఒక విస్తృతమైన సొంత సర్వే చేయించుకున్నారని కేటీఆర్ వెల్లడించారు. ఆ సర్వేలో ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత చాలా స్పష్టంగా వ్యక్తమైందని ఆయన పేర్కొన్నారు.

**సర్వేల ఫలితాలు.. బీఆర్ఎస్ ప్రభంజనం**

ఇదే సమావేశంలో పలు సర్వేల వివరాలను కేటీఆర్ ప్రస్తావించారు. ఆ వివరాలు ప్రకారం.. ముఖ్యమంత్రి చేయించుకున్న సొంత సర్వే ప్రకారం.. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే భారత రాష్ట్ర సమితి సుమారు 78 సీట్లను కైవసం చేసుకుని అత్యంత సులభంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తేలిందన్నారు. కేవలం సీఎం సొంత సర్వేలోనే కాకుండా.. రెండు ప్రముఖ మీడియా సంస్థలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇంటెలిజెన్స్ విభాగాలు క్షేత్రస్థాయిలో చేసిన ప్రజాభిప్రాయ సేకర-ణలోనూ ఇదే పచ్చి నిజం వ్యక్తమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పాలన కుంటుపడిందని, మరోసారి ప్రజలంతా కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడాలని బలంగా కోరుకుంటున్నారని అన్ని సర్వే నివేదికలు తేల్చిచెప్పాయని కేటీఆర్ వివరించారు.

**సర్వేల భయంతోనే సీఎం అడ్డగోలు మాటలు**

సగం పరిపాలనా కాలం ముగిసేసరికే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. సొంత సర్వేతో పాటు మిగతా అన్ని నివేదికల్లోనూ వ్యక్తమైన ఈ ఊహించని ప్రజా వ్యతిరేకతను చూసి తట్టుకోలేకనే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా తీవ్ర నిరాశతో, అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పతనాన్ని ఆపడం ఎవరి వల్లా కాదని ఆయన జోస్యం చెప్పారు.

# కాకరేపుతున్న 'వరంగల్' వార్

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ కాంగ్రెస్‌లో 'వరంగల్ వార్' కాకరేపుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నడుస్తున్న వివాదం పీసీసీ చీఫ్ వరకు చేరింది. ఇవాళ ఉదయం మంత్రి సురేఖ మహేశ్ కుమార్ గౌడ్‌ను స్వయంగా కలిసి, జిల్లా రాజకీయ పరిణామాలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. తన శాఖకు సంబంధించిన దేవాదాయ అంశాలపై, తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకపక్షంగా సమీక్షా సమావేశం నిర్వహించడంపై ఆమె పీసీసీ చీఫ్ వద్ద తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఇది పూర్తిగా ప్రొటోకాల్ ఉల్లంఘన కిందకే వస్తుందని ఆయనకు వివరించారు. కడియం శ్రీహరిపై వెంటనే పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై తాను ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.

**త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.. పీసీసీ చీఫ్**

అయితే, మంత్రి కొండా సురేఖ ఫిర్యాదుపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల మధ్య వివాదాలు, గ్రూప్ రాజకీయాలపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నామని వివరించారు. త్వరలోనే కొండా సురేఖ, కడియం శ్రీహరి ఇద్దరితో మాట్లాడి.. వివాదాన్ని పరిష్కరిస్తామని అన్నారు. ప్రభుత్వంతో పాటు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



# అధికారం రుచి చూడాలనే ఆరాటం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశం చుట్టూ జరుగుతున్న విమర్శలు ప్రతి విమర్శలు హాట్ టాపిక్ గా మారుతున్నాయి. రైతుల గోడును పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోయడం లేదని ప్రభుత్వానికి చేతకాకపోతే వారం రోజుల పాటు ప్రాజెక్టును కేసీఆర్‌కు అప్పగించండి, రైతులకు నీరందిస్తామని కేటీఆర్, తనకు ఓ మూడు నెలలు నీటిపారుదల శాఖను అప్పగిస్తే కాళేశ-్వరం అంటే ఏమిటో చూయిస్తానంటూ హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి.. దొంగ "తాళం చెవులు కూడా నాకే ఇవ్వండి" అన్నట్టుగా హరీశ్ రావు, కేటీఆర్‌ల కోరిక ఉందన్నారు.

**అధికార రుచి చూడాలనే ఆరాటం:**

బీఆర్ఎస్ పార్టీపై పట్టుకోసం బావబామ్మర్దుల ఆధిపత్య పోరు ఫామ్‌హౌస్ నుంచి కాళేశ్వరం వరకు చేరిందని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవన్న విషయం అగ్గిపెట్టె రావు, డ్రామారావులకు అర్థమైనట్టుందిన్నారు. అందుకే ఒకరు 'వారం రోజులు', మరొకరు 'మూడు నెలలు' అంటూ... కనీసం కాళేశ్వరం పేరుతోనైనా కొద్దిరోజులు అధికార రుచి చూడాలనే ఆరాటం కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. హరీష్ రావు గారూ... అధికారంలో ఉన్నప్పుడు ఏమైనా పెండింగ్ కమీషన్లు ఉన్నాయా? వాటి వసూలు కోసమేనా మూడు నెలలు ఇరిగేషన్ మంత్రి బాధ్యత ఇవ్వండి అంటున్నారు.. ఇంత పదవి వ్యామోహమా? అని ప్రశ్నించారు.

## సంపాదకీయం




# అధికార పార్టీలో అసంతృప్తి జ్వాలలు !

ప్రజాస్వామ్యంలో అధికారంలోకి రావడం ఒక విజయం అయితే, అధికారాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే పెద్ద సవాలు. ఎన్నికల్లో గెలవడానికి కష్టపడిన పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే ఉత్సాహాన్ని, అదే సమన్వయాన్ని కొనసాగించలేకపోతే ఆ విజయమే క్రమంగా భారంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తున్న అసంతృప్తి గుసగుసలు ఇదే విషయాన్ని గుర్తు చేస్తున్నాయి. ఈ అసంతృప్తి కేవలం పదవులు రాని నాయకులకే పరిమితం కాకుండా, పదవులు పొందిన వారిలో కూడా కనిపిస్తోందనే చర్చ రాజకీయంగా ఆలోచించాల్సిన అంశం. ఏ రాజకీయ పార్టీలోనైనా పదవుల పంపకం తర్వాత కొంత అసంతృప్తి సహజం. ప్రతి ఒక్కరికీ మంత్రి పదవి, చైర్మన్ పదవి, కార్పొరేషన్ బాధ్యతలు ఇవ్వడం సాధ్యం కాదు. కానీ ఆ అసంతృప్తి పార్టీ పనితీరుపై, ప్రభుత్వ ప్రచారంపై ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటే మాత్రం అది నాయకత్వానికి హెచ్చరికగా భావించాల్సిందే. ప్రస్తుతం కాంగ్రెస్‌లో అదే పరిస్థితి కనిపిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అవి ప్రజల్లో ఆశించిన స్థాయిలో చర్చకు రావడం లేదని, ప్రతిపక్షాల విమర్శలకు కిందిస్థాయి నాయకత్వం నుంచి గట్టిగా స్పందన కనిపించడం లేదని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. సాధారణంగా అధికార పార్టీకి చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులే ప్రభుత్వానికి తొలి ప్రతినిధులు. వారు ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ నిర్ణయాలను వివరించాలి, అపోహలను నివృత్తి చేయాలి, ప్రతిపక్షాల ఆరోపణలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలి. కానీ అదే కేడర్ నిరాశలో ఉంటే ప్రభుత్వం చేసిన మంచి పనులు కూడా ప్రజలకు చేరవు. ఈ అసంతృప్తికి మూల కారణం "గుర్తింపు" అనే భావనే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యమాలు చేసినవారు, కేసులు ఎదుర్కొన్నవారు, ఆర్థికంగా, రాజకీయంగా పార్టీ కోసం నిలబడినవారు అధికారంలోకి వచ్చిన తర్వాత తాము ఆశించిన స్థాయిలో గుర్తింపు పొందలేదనే భావనతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఇటీవల పార్టీలో చేరిన వారికి అవకాశాలు దక్కడం పాత నాయకుల్లో అసహనానికి కారణమవుతోందనే అభిప్రాయమూ ఉంది. ఇది కాంగ్రెస్‌కు కొత్త సమస్య కాదు. గతంలో కూడా ఈ పార్టీ ఇలాంటి అంతర్గత సమీకరణల వల్లే ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. ఇక పదవులు వచ్చిన వారిలో కూడా అసంతృప్తి ఉండటం మరింత ఆసక్తికర అంశం. కొందరు తమకు వచ్చిన పదవి తమ స్థాయికి తగినది కాదని భావిస్తుండగా, మరికొందరు పదవి ఉన్నా అధికారాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే చర్చ జరుగుతోంది. పేరు మాత్రమే ఉండి నిర్ణయాధికారం లేకపోతే అలాంటి పదవులు రాజకీయంగా పెద్ద ప్రయోజనం ఇవ్వవు. దీంతో పదవి పొందిన వారిలో కూడా ఆశించిన ఉత్సాహం కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో పెద్ద సవాలు కేడర్ నిర్వహణ. ఎన్నికల సమయంలో ప్రతి కార్యకర్తకు అవసరం ఉంటుంది. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అదే కార్యకర్తను పట్టించుకోకపోతే నిరాశ సహజమే. ప్రస్తుతం గ్రామస్థాయి నాయకుల నుంచి జిల్లా స్థాయి నేతల వరకు "పార్టీ కోసం ఎంతో కష్టపడ్డాం... ఇప్పుడు మాకు ఏమి దక్కింది?" అనే ప్రశ్న వినిపిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఇది కేవలం వ్యక్తిగత అసంతృప్తి కాదు. దీని ప్రభావం ప్రభుత్వ పనితీరుపై, పార్టీ భవిష్యత్తుపై కూడా పడే అవకాశం ఉంది. రాజకీయాల్లో ప్రతిపక్షం చేసే విమర్శలకు సమాధానం చెప్పడం ఒక్క ముఖ్యమంత్రి పని కాదు. అది మొత్తం పార్టీ బాధ్యత. ప్రస్తుతం "సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారులే" అనే భావన కొంతమంది నాయకుల్లో పెరిగిందనే చర్చ జరుగుతోంది. ఇది ఏ పార్టీకి అయినా ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ఒక వ్యక్తి చుట్టూ పార్టీ మొత్తం తిరిగే పరిస్థితి ఏర్పడితే, క్షేత్రస్థాయి నాయకత్వం క్రమంగా నిర్వీర్యమవుతుంది. ప్రజాస్వామ్య పార్టీలో బాధ్యతలు వికేంద్రీకరణ కావాలి. ప్రతి ఎమ్మెల్యే, ప్రతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ప్రతి జిల్లా నాయకుడు ప్రభుత్వానికి ప్రతినిధిగా వ్యవహరించాలి. మరోవైపు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలపై కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఎక్కువ మంది తొలిసారి ఎమ్మెల్యేలు కావడంతో నియోజకవర్గాల్లో కంటే హైదరాబాద్‌కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల మధ్య ఉండాల్సిన ప్రజాప్రతినిధులు పరిపాలనా వ్యవహారాల్లోనే నిమగ్నమైతే, పార్టీ కేడర్‌తో అనుబంధం బలహీనపడుతుంది. ఆ ఖాళీని ప్రతిపక్షాలు సహజంగానే ఉపయోగించుకుంటాయి. ఇంకో ముఖ్యమైన అంశం పార్టీ–ప్రభుత్వ సమన్వయం. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు క్షేత్రస్థాయి నాయకులకు వెంటనే చేరకపోవడం, ప్రభుత్వ పథకాలపై పూర్తి సమాచారం అందకపోవడం, ప్రతిపక్షాల ఆరోపణలకు ఎలా స్పందించాలనే అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం కూడా సమస్యగా కనిపిస్తోంది. ప్రస్తుతం సమాచార యుద్ధం రాజకీయాల్లో కీలకంగా మారింది. సామాజిక మాధ్యమాల్లో ఒక ఆరోపణ నిమిషాల్లో లక్షల మందికి చేరుతోంది. అలాంటి పరిస్థితుల్లో అధికార పార్టీ వద్ద వేగవంతమైన సమాచార వ్యవస్థ లేకపోతే ప్రజల్లో అపోహలు పెరగడం సహజం. అయితే ఇక్కడ మరో కోణాన్ని కూడా విస్మరించరాదు. ఏ ప్రభుత్వం ఏర్పడిన తొలి రెండేళ్లలోనైనా పదవుల పంపకం, సమీకరణలు, ప్రాంతీయ సమతుల్యత, సామాజిక సమీకరణ వంటి అంశాల వల్ల అసంతృప్తి సహజమే. అందువల్ల వినిపిస్తున్న ప్రతి అసంతృప్తి పార్టీ సంక్షోభానికి సంకేతమని చెప్పలేం. కానీ ఆ అసంతృప్తి క్రమంగా కేడర్ పనితీరును ప్రభావితం చేస్తే మాత్రం అది ఎన్నికల ఫలితాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడు చేయాల్సిన పని పదవుల పంపకం కంటే పార్టీ పునర్వ్యవస్థీకరణ. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడం, ఎమ్మెల్యేలు–కేడర్ మధ్య క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలపై శిక్షణ ఇవ్వడం, ప్రతిపక్షాల ఆరోపణలకు వాస్తవాలతో కూడిన సమాచారాన్ని అందించడం వంటి చర్యలు తీసుకోవాలి. అలాగే కష్టపడ్డ కార్యకర్తలకు పదవుల రూపంలో కాకపోయినా, బాధ్యతల రూపంలో గుర్తింపు ఇవ్వడం కూడా అవసరం. చరిత్ర చెబుతున్న ఒక నిజం ఏమిటంటే... ప్రతిపక్షం బలంగా ఉండడం వల్ల మాత్రమే ప్రభుత్వాలు బలహీనపడవు; అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి పెరిగినప్పుడే ప్రతిపక్షానికి అవకాశాలు పెరుగుతాయి. అందుకే అధికార పార్టీలో ఐక్యత, సమన్వయం, కేడర్ ఉత్సాహం ఎప్పుడూ కీలకం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా తన పాలనా ప్రయాణంలోనే ఉంది. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవాలంటే సంక్షేమ పథకాల అమలు ఎంత ముఖ్యమో, పార్టీని సమన్వయంతో నడిపించడం కూడా అంతే ముఖ్యం. పదవుల రాజకీయాలను దాటి, బాధ్యతల రాజకీయాలను బలోపేతం చేయగలిగితేనే కాంగ్రెస్ తన ప్రభుత్వానికి రాజకీయంగా దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సాధించగలదు. లేకపోతే, అసంతృప్తి అనే చిన్న చిచ్చు రేపటి పెద్ద రాజకీయ అగ్నిగా మారే ప్రమాదాన్ని విస్మరించలేం.

# అమలులో సమయస్ఫూర్తి ఎక్కడ?

భారత ప్రజాస్వామ్యానికి ఓటరు జాబితా వెన్నెముక. ఎన్నికల ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగినా, ఆ ఎన్నికలకు ఆధారమైన ఓటరు జాబితాలో తప్పులు ఉంటే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం లక్ష్యం ఎంతో సముచితమైనది. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, డబుల్ ఓట్లను నిర్మూలించడం, నకిలీ నమోదులకు చెక్ పెట్టడం వంటి అంశాలు ఎన్నికల విశ్వసనీయతను మరింత పెంచే చర్యలే. అయితే ఏ మంచి కార్యక్రమమైనా దాని విజయాన్ని నిర్ణయించేది అమలు విధానం. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలిస్తే లక్ష్యం ఎంత గొప్పదైనా, క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు అధికారులను, ఓటర్లను సమానంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎన్నికల సంఘం ఉద్దేశం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే అయినప్పటికీ, అమలులో ఉన్న అవరోధాలు ఈ కార్యక్రమం ప్రభావాన్ని తగ్గించే ప్రమాదం కనిపిస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 23,00,561 మంది ఓటర్లు ఉన్నారు. అందులో నల్గొండ జిల్లాలో 10.73 లక్షలు, సూర్యాపేట జిల్లాలో 6.94 లక్షలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 5.32 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇంత భారీ స్థాయిలో ఓటర్లను కేవలం నెల రోజుల వ్యవధిలో సంప్రదించి, ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని పూర్తి చేయించి తిరిగి సేకరించడం అనేది సాధారణ పరిపాలనా ప్రక్రియ కాదు. ప్రస్తుతం అధికారులే అంగీకరిస్తున్నట్లుగా కనీసం 40 శాతం మంది ఓటర్లకు కూడా ఫారాలు చేరలేదు. అలాంటప్పుడు జూలై 24 గడువులోపు మొత్తం ప్రక్రియను పూర్తి చేయడం ఎంతవరకు సాధ్యమవుతుందన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ జనాభా చలనం గత రెండు దశాబ్దాల్లో విపరీతంగా పెరిగింది. చదువు, ఉద్యోగం, ఉపాధి, వివాహం, వ్యాపారం వంటి కారణాలతో లక్షలాది మంది తమ నివాసాలను మార్చుకున్నారు. ఒకప్పుడు గ్రామంలో ఉన్న వ్యక్తి నేడు హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. పట్టణాల్లో అద్దె ఇంట్లో ఉన్న కుటుంబం మరో కాలనీకి మారింది. మరికొందరు సొంతిల్లు నిర్మించుకుని కొత్త ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ పరిస్థితుల్లో బీఎల్‌వోలు ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా గుర్తించి ఫారం అందించడం అంత సులభమైన పని కాదు. ఒక బీఎల్‌వో పరిధిలో సగటున వెయ్యి మంది ఓటర్లు ఉంటారు. వారందరినీ నిర్ణీత గడువులో కలవడం, వివరాలు సేకరించడం, సందేహాలకు సమాధానం చెప్పడం, మళ్లీ ఫారాలు సేకరించడం అనేది అత్యంత శ్రమతో కూడుకున్న పని. ఈ కార్యక్రమంలో ఎక్కువ చర్చకు దారితీస్తున్న అంశం 2002 ఓటరు వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం తప్పనిసరిగా నమోదు చేయాలనే నిబంధన. దాదాపు 24 సంవత్సరాల క్రితం నమోదైన ఓటరు వివరాలు ఈరోజు ప్రతి కుటుంబం వద్ద ఉండాలని భావించడం ఆచరణలో సాధ్యమయ్యే విషయం కాదు. ఆ కాలంలో డిజిటల్ రికార్డులు కూడా పరిమితంగానే ఉన్నాయి. ముఖ్యంగా వృద్ధులు, నిరక్షరాస్యులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, వలస కుటుంబాలు ఈ వివరాలను గుర్తించడం చాలా కష్టమవుతోంది. కొందరికి అప్పటి పోలింగ్ కేంద్రం కూడా గుర్తు లేదు. అలాంటి పరిస్థితుల్లో పాత వివరాల ఆధారంగా కొత్త ధ్రువీకరణ కోరడం వల్ల నిజమైన ఓటర్లే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎన్నికల అధికారులు చెబుతున్న ప్రకారం ఈ సమాచారం ఉద్దేశం అక్రమంగా నమోదైన పేర్లను గుర్తించడం, ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా వచ్చిన వారి వివరాలను ధ్రువీకరించడమే. ఉద్దేశం సమంజసమైనదే అయినప్పటికీ, దానిని అమలు చేసే విధానం ప్రజలకు అనుకూలంగా ఉండాలి. సమాచారం అందుబాటులో లేకపోవడం వల్ల అర్హులైన ఓటరు తన హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడకూడదు. ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. అది కేవలం పరిపాలనా లోపాల వల్ల ప్రమాదంలో పడకూడదు. ప్రస్తుతం అత్యంత ఆందోళన కలిగించే విషయం అవగాహన లోపం. ఎస్ఐఆర్‌పై సామాన్య ప్రజల్లోనే కాదు, చదువుకున్న వర్గాల్లో కూడా స్పష్టమైన అవగాహన కనిపించడం లేదు. ఎన్యూమరేషన్ ఫారం ఎలా నింపాలి? ఏ పత్రాలు అవసరం? 2002 వివరాలు లేకపోతే ఏమవుతుంది? కుటుంబ సభ్యుల వివరాలు ఎందుకు అడుగుతున్నారు? ఫారం సమర్పించకపోతే వెంటనే ఓటు తొలగిస్తారా? ఇలాంటి అనేక ప్రశ్నలకు ప్రజలకు స్పష్టమైన సమాధానాలు అందడం లేదు. ఈ అనిశ్చితి కారణంగా అనవసరమైన భయాందోళనలు పెరుగుతున్నాయి. ఎన్నికల సంఘం తరఫున గ్రామ సభలు, కాలనీల్లో అవగాహన సమావేశాలు, ప్రత్యేక హెల్ప్‌డెస్కులు, టోల్‌ఫ్రీ సేవలు, డిజిటల్ వీడియోలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇక మరోవైపు డబుల్ ఓట్ల నిర్మూలన ఈ కార్యక్రమంలోని అత్యంత సానుకూల అంశంగా చెప్పుకోవచ్చు. గ్రామంలో ఒక ఓటు, ఉద్యోగం చేస్తున్న పట్టణంలో మరో ఓటు ఇలాంటి పరిస్థితులు చాలా సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రాలు, రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ పట్టణాల్లో 15 నుంచి 20 శాతం వరకు డబుల్ ఓట్లు ఉన్నాయనే అంచనాలు ఉన్నాయి. ఈ విషయం రాజకీయ పార్టీలకు తెలిసినా, ఎన్నికల సమయంలో రాజకీయ లాభనష్టాల కారణంగా ఎవరూ దీనిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే ప్రజాస్వామ్య సూత్రాన్ని అమలు చేయాలంటే డబుల్ నమోదులను తొలగించడం అత్యంత అవసరం. ఈ దిశగా ఎస్ఐఆర్ ఒక కీలక అడుగు. అయితే డబుల్ ఓట్ల తొలగింపు పేరుతో నిజమైన ఓటర్ల ఓటు పూర్తిగా తొలగిపోకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. బీఎల్‌వోలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితి కూడా సానుభూతితో అర్థం చేసుకోవాల్సిందే. వారికి ఒకవైపు భారీ లక్ష్యాలు, మరోవైపు తక్కువ సమయం, పరిమిత సిబ్బంది, ప్రజల్లో అవగాహన లోపం, చిరునామాల మార్పులు, వలసలు, పాత రికార్డుల లభ్యత వంటి సమస్యలు ఒకేసారి ఎదురవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి అదనపు సహాయక సిబ్బంది, సాంకేతిక సదుపాయాలు, అవసరమైతే గడువు పొడిగింపు వంటి చర్యలు తీసుకోకుండా లక్ష్యాలు మాత్రమే నిర్దేశిస్తే ఆశించిన ఫలితాలు రావడం కష్టం. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం అత్యంత విశ్వసనీయ సంస్థ. ఆ విశ్వసనీయతను మరింత బలోపేతం చేయాలంటే ఎన్నికల ప్రక్రియ కఠినంగా ఉండటంతో పాటు ప్రజలకు సులభంగా కూడా ఉండాలి. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలపై భారం మోపకూడదు. ఓటరు తన హక్కును రక్షించుకోవడానికి అనవసరమైన ఇబ్బందులు పడే పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కొన్ని కీలక నిర్ణయాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. మొదటగా, ప్రస్తుత పురోగతిని దృష్టిలో ఉంచుకుని గడువును పొడిగించడంపై ఆలోచించాలి. రెండవది, 2002 ఓటరు వివరాల విషయంలో ప్రత్యామ్నాయ ధ్రువీకరణ పద్ధతులను అందుబాటులోకి తీసుకురావాలి. మూడవది, బీఎల్‌వోలకు అదనపు సిబ్బంది, సాంకేతిక సహకారం కల్పించాలి. నాలుగవది, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. ఐదవది, ఎలాంటి ఓటరినైనా జాబితా నుంచి తొలగించే ముందు బహుళ స్థాయిల్లో నోటీసులు ఇచ్చి, తన వాదన వినిపించే పూర్తి అవకాశాన్ని కల్పించాలి. ఓటరు జాబితా పరిశుభ్రత ఎన్నికల వ్యవస్థకు అవసరం. డబుల్ ఓట్లు, నకిలీ నమోదులు, మరణించిన వారి పేర్లు తొలగించడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్యలే. కానీ అదే సమయంలో ఒక్క అర్హుడైన పౌరుడు కూడా పరిపాలనా లోపాల కారణంగా తన ఓటు హక్కును కోల్పోకూడదు. "తప్పుల్లేని ఓటరు జాబితా" ఎంత ముఖ్యమో, "ఓటు హక్కు కోల్పోని అర్హుల జాబితా" అంతకంటే ముఖ్యమనే విషయాన్ని ఎన్నికల సంఘం గుర్తుంచుకోవాలి. పారదర్శకత, ప్రజా భాగస్వామ్యం, సమయస్ఫూర్తి, విస్తృత అవగాహన ఈ నాలుగు సూత్రాల ఆధారంగానే ఎస్ఐఆర్ కార్యక్రమం నిజమైన విజయాన్ని సాధించగలదు. అప్పుడు మాత్రమే ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసిన చారిత్రక కార్యక్రమంగా నిలుస్తుంది.

# 100 రోజుల్లో రెండో దశ డీపీఆర్!



మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. గతేడాది చాదర్‌ఘాట్‌లో ఇండ్లు కూలగొట్టి అభాసుపాలైన ప్రభుత్వం అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. అందులో భాగంగానే 55 కిలోమీటర్ల మూసీపునరుజ్జీవనం ప్రాజెక్టలో 37 కిలోమీటర్లపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. గండిపేట్, హిమాయత్ సాగర్ల నుంచి లంగర్ హౌస్ (గాంధీ సరోవర్ ప్రాజెక్టు) వరకు మొదటి దశలో 21 కిలోమీటర్ల మార్గంలో ప్రాజెక్టు పనులు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం రెండో దశలో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపట్టాలని సంకల్పించింది. 55 కిలోమీటర్ల ప్రాజెక్టులో 37 కిలోమీటర్ల రెండు దశలోనే పూర్తి చేయాల్సి ఉంది. అయితే ఇప్పటికే మొదటి దశ 21 కిలోమీటర్లకు డీపీఆర్ సిద్ధం చేసిన ఎంఆర్డీసీఎల్ రెండో దశ 16 కిలోమీటర్లకు వంద రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని నిర్ణయించింది. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఒక వైపు మొదటి దశ పనులను వేగవంతం చేస్తూనే రెండో దశ డీపీఆర్ దృష్టి సారించాలని అధికారులకే ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. ఈ రెండు మొదటి, రెండో దశ పనులకు భూసేకరణ తక్కువ ఉండడంతో ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**మొదటి దశ 21 కి.మీలకు కేబినెట్ ఆమోదం**

హైదరాబాద్ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్ -1లో గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల మేరకు పూర్తి చేయడానికి మంత్రిమండలి పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఫేజ్-1 ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.7,345 కోట్లు మంజూరు చేస్తూ కేబినెట్ ఆమోదించిన విషయం తెలిసిందే. ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8కి.మీ, హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కి.మీ మార్గాల్లో ఇండ్ల నష్టం తగ్గించే విధంగా ప్రణాళికల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి భూసేకరణ, హిమాయత్ సాగర్ బండ్ బలోపేతం, ఎకో ప్రాజెక్టు పనులను చేపట్టనున్నారు. ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు విస్తరణ, రక్షణశాఖకు సంబంధించిన భూములను సేకరించే కార్యక్రమాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టాలని నిర్ణయించింది.

**ఏడీబీ లోన్ కోసం ఎస్క్రో అకౌంట్**

మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ఐదు జోన్లుగా విభజించిన విషయం తెలిసిందే. గండిపేట్ నుంచి గాంధీ సరోవర్ (బాపుఘాట్) 21 కిలోమీటర్ల ప్రాజెక్టు డీపీఆర్ పూర్తికావడంతోపాటు ప్రభుత్వం సైతం అనుమతిచ్చిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఏసియన్ డవలప్ మెంట్ బ్యాంకు(ఏడీబీ) లోన్ ప్రక్రియ పూర్తయినట్టే. అయితే ఏడీబీ లోన్ కోసం ప్రత్యేకంగా 'ఎస్క్రో అకౌంట్' క్రియేట్ చేయడానికి ఎంఆర్డీసీఎల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే బ్యాంకు అధికారులతో సైతం చర్చించినట్టు తెలిసింది. దీంతోపాటు మొదటి దశ ప్రాజెక్టు టెండర్ ప్రక్రియకు సంబంధించిన పేపర్ వర్క్ ను ప్రారంభించాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీచేసినట్టు తెలిసింది. మొదటి దశ టెండర్ పనులు, రెండో దశ ప్రాజెక్టు డీపీఆర్ పనులను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఆ దిశగా ఎంఆర్డీసీఎల్ అధికారులు చర్యలు ప్రారంభించారు.

# 17 జిల్లాల్లో లోటు వర్షపాతం



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించి నెల రోజులు గడుస్తున్నా.. వరుణుడి కరుణ మాత్రం కరువైంది. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఏకంగా 17 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు కావడంతో.. సాగు పనులు మొదలు పెట్టిన రైతులు వానల కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. జూలైలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షాలే కురిసే అవకాశముందని వాతావరణశాఖ చెప్పడం అన్నదాతలను ఆందోళనకు గురి చేస్తున్నది.

**సాధారణం కంటే తక్కువే**

గతంలో కంటే ఈ ఏడాది ఆలస్యంగా రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించాయి. గత నెల 8 న నైరుతి జోగులాంబ గద్వాల జిల్లా నుంచి తెలంగాణను తాకింది. అప్పటి నుంచి ఇప్పటివరకు కొన్ని జిల్లాల్లో మాత్రమే మోస్తరు నుంచి సాధారణ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఇప్పటివరకు 265 మండలాల్లో లోటు, 46 మండలాల్లో అత్యంత లోటు వర్షపాతం నమోదైంది. ఎల్ నినో పరిస్థితుల కారణంగా జూలై నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షాలే నమోదయ్యే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**17 జిల్లాల్లో ఆందోళనకర పరిస్థితులు**

రాష్ట్రంలో కేవలం 16 జిల్లాల్లో మాత్రమే ఇప్పటివరకు సాధారణ వర్షపాతం నమోదైంది. కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, ములుగు జిల్లాలో ఈ జాబితాలో ఉన్నాయి. మిగిలిన 17 జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, కరీంనగర్, సిద్దిపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, వికారాబాద్, మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట్ జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయి. నైరుతి కదలికలు మందగించడంతో జూలైలో కూడా ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. కాగా, రాగల రెండు రోజుల పాటు రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. నేడు, రేపు గంటకు 50 నుండి 60 కి.మీ వేగంతో వేగంతో బలమైన ఉపరితల గాలులు వీస్తాయని పేర్కొంటూ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# పాల కరువు

## రాష్ట్రంలో పడిపోయిన పాల ఉత్పత్తి..



## పట్టించుకోని పశుసంవర్ధక శాఖ

- పశుసంపద గణాంకాలపై అనుమానాలు
- 35 శాతం తగ్గిన పాడి పశువులు
- పక్క రాష్ట్రాల పాలపై పెరుగుతున్న ఆధారం
- ప్రభుత్వ ప్రోత్సాహం లేక పాడి రంగం సంక్షోభం
- పశువైద్య సేవల లోపం.. రైతులకు ఇబ్బందులు
- దాణా, మేత ఖర్చులతో పాడి రైతులపై భారం
- గోపాల మిత్రలకు జీతాల కోసం నిరీక్షణ
- పాడి పరిశ్రమకు యువత దూరం

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో పాల కొరత ముంచుకొస్తుంది. రోజు రోజుకు పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. పాల ఉత్పత్తికి ప్రోత్సహకాలు కల్పించి, ఉత్పత్తి పెంచాల్సిన పశుసంవర్ధక శాఖ ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. పశువులకు సంబంధించిన పాత లెక్కలే చూపిస్తూ పశు సంపదలో టాప్‌ఉన్నామనేది ఉత్త మాటలేనని పాల ఉత్పత్తి దారుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా రాష్ట్రంలో ఆశించిన విధంగా పాడి ఉత్పత్తి జరగకపోవడంతో పక్క రాష్ట్రాల నుంచి పాలు దిగుమతి చేసుకునే పరిస్థితి దాపురించింది. ప్రభుత్వం పశుసంపద కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చేసిన వాటిని ఖర్చు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన ఈ రంగం రోజురోజుకు క్షీణించి పోవడం వల్ల భవిష్యత్తులో డబ్బాపాలే దిక్కు అవుతాయనే భయాందోళన ప్రజల్లో నెలకొంది.ప్రస్తుతం తెలంగాణలో రోజుకు సుమారు 26 లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రంలో కేవలం 4 లక్షల లీటర్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. ఇది రాష్ట్ర అవసరాలను తీర్చేందుకు సరిపడే స్థాయిలో లేదు. పాడిపశువుల సంఖ్య తగ్గడంతో పాల ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుతం ప్రభుత్వం డైరీలకు పాలు రోజుకు 50 వేల లీటర్లు తగ్గిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఈ పరిస్థితి మరింత పెరగనుంది. ఇందుకు కారణం తెలంగాణలో పశుసంపద వృద్ధి చెందకపోవడమే. గేదెలు, ఆవుల సంఖ్య తగ్గడంతో పాడి, దాని అనుబంధ ఉత్పత్తులు తగ్గాయి. గతేడాది పశుసంవర్ధక శాఖ వెల్లడించిన గణాంకాలు చూస్తే పాలు ఇచ్చే ఆవులు, గేదెలు, మేకల సంఖ్య గణనీయంగా తగ్గింది.

**35 శాతం తగ్గుదల..**

రాష్ట్రంలో 25.82 లక్షల కుటుంబాలు పశు పోషణపై ఆధారపడి జీవనో పాధి పొందుతున్నాయి. ఇందులో 12 లక్షల కుటుంబాలు ఆవుల పెంపకం, 10.5 కుటుంబాలు గేదెల పెంపకం చేస్తున్నాయి. తెలంగాణలో 42.32 లక్షల ఆవు జాతి పశువులు, 42.26 లక్షల గేదెలు, 49.35 లక్షల మేకలు ఉన్నట్లు పశుసంవర్ధక శాఖ గణాంకాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆవుల సంఖ్య 29. 15 లక్షలు, గేదెల సంఖ్య 30.52 లక్షలు, మేకల సంఖ్య 41.50 లక్షలు ఉన్నట్టు సమాచారం. ఆశాఖ అధికారులు ఇప్పటివరకు చూపిస్తున్న లెక్కలు 2019 సంవత్సరానికి సంబంధించినవేనని తెలుస్తోంది. గతంలో ఉన్నవాటికి కంటే 35 శాతం తగ్గినట్టు, ఇప్పటికి పాత గణాంకాలు చూపిస్తున్నట్టు ఆశాఖకు చెందిన కిందిస్థాయి సిబ్బంది చెప్పారు. సూర్యాపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలో 45 శాతం ఆవుల సంఖ్య తగ్గింది. సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, కామారెడ్డిలో గేదెల సంఖ్య భారీగా పడిపోయింది.

**ప్రోత్సాహం కరువు..**

పాడి పరిశ్రమకు అవసరమైన ప్రోత్సాహం లేకపోవడం వల్లే రైతులు ఈ రంగం నుంచి దూరవుతున్నారు. రైతులకు ఆశించిన స్థాయిలో మద్దతు లేకపోవడం, పశువైద్య సేవలు సమర్థవంతంగా లభించడం లేదు. గోపాల మిత్ర వంటి సిబ్బంది ఉన్నప్పటికీ వారికి సకాలంలో వేతనాలు అందడం లేదు. ప్రతి ఏటా వారు జీతాల కోసం రాష్ట్ర ఉన్నతాధికారులు చుట్టు తిరిగే పరిస్థితులు ఉన్నాయి. మరో వైపు పశువుల దాణా, మేత ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. పచ్చిగడి, పశువులకు సేవలందించేందుకు కూలీల దొరకడం లేదు. గ్రామాల్లో పశువైద్య సేవలు సరిగ్గా అందుబాటులో లేకపోవడంతో, రైతులు నష్టపోతున్నారు. గ్రామీణ రైతు కుటుంబాల్లో కేవలం 0.85 శాతమే పాడి పశువుల పెంపకంతో ఉపాధిని పొందుతున్నారని తెలిసింది. గతంలో ఉన్న రైతులు తప్ప పాడిపరిశ్రమ వైపు యువత మొగ్గ చూపడం లేదు.

**ప్రైవేటు డైరీల హవా..**

తెలంగాణ డైరీ రంగంలో అమూల్, మదర్ డైరీలతో పాటు దొడ్ల, హెరిటేజ్, కరీంనగర్ డెయిరీ వంటి ప్రయివేట్ సహకార సంస్థలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పాలను సేకరించి, అత్యాధునిక పద్ధతుల ద్వారా ప్రాసెస్ చేసి వినియోగదారులకు అందిస్తున్నాయి. వీటితో పాటు మిగతా చిన్న, మధ్య తరహా డైరీలు హైదరాబాద్, ఇతర జిల్లాలలో మార్కెట్‌ను శాసిస్తున్నాయి. ప్రయివేట్ డైరీలు నేరుగా గ్రామీణ ప్రాంతాల రైతులతో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకుని, పాల శీతలీకరణ కేంద్రాల ద్వారా పాలను సేకరిస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పట్టణీకరణ కారణంగా ప్యాకేజ్డ్ పాలకు, ఇతర పాల ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పెరిగింది.

# తాగునీటికి తిప్పలు తప్పవా?

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభమై నెల రోజులు దాటుతున్నా తెలంగాణ వ్యాప్తంగా ఆశించిన వర్షాలు కురవకపోవడం ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర తాగునీటి ఎద్దడికి దారితీస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రధాన నదుల్లో ప్రవాహాలు లేక, ప్రాజెక్టులన్నీ వెలవెలబోతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తాగునీరు అందించే అత్యంత ప్రతిష్టాత్మక 'మిషన్ భగీరథ' కు మూలాధారమైన 29 ప్రధాన రిజర్వాయర్లు పూర్తిస్థాయిలో అడుగంటిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**జులై నెలాఖరే డెడ్‌లైన్ - అధికారుల హెచ్చరిక**

రాష్ట్రంలోని తాజా నీటి నిల్వలపై ఉన్నతాధికారులు ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు పక్క రాష్ట్రాల వైపు మళ్లడం, తెలంగాణలో కేవలం ముసురు వాతావరణం తప్ప గట్టి వానలు పడకపోవడంతో రిజర్వాయర్లలోకి ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయిందని వివరించారు. ఇదే పరిస్థితి గనుక కొనసాగి, జులై నెలాఖరులోగా ప్రాజెక్టుల్లోకి కొత్త నీరు రాకపోతే.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

**ప్రభుత్వం ముందస్తు యాక్షన్ ప్లాన్**

అధికారుల నివేదికతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం, ప్రజలకు తాగునీటి కొరత రాకుండా చూసేందుకు తక్షణమే రంగంలోకి దిగింది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఒక పటిష్టమైన ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగాలను ఆదేశించింది. మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాలలో ప్రైవేట్ వ్యక్తులకు చెందిన వ్యవసాయ, కమర్షియల్ బోర్వావులను గుర్తించాలి. తాగునీటి లభ్యత కోసం అవసరమైతే ఆయా బోర్వావులను ప్రభుత్వ పరంగా అద్దెకు తీసుకుని, పైప్‌లైన్ల ద్వారా స్థానిక ట్యాంకులకు అనుసంధానం చేయాలి. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న సమస్యాత్మక గ్రామాలకు ఉచితంగా ట్యాంకర్ల ద్వారా నీటిని చేరవేయాలి.ఒకవైపు రైతాంగం వర్షాలు లేక సాగు పనులు మొదలుపెట్టలేక వేదన చెందుతుంటే, మరోవైపు తాగునీటి వనరులు కూడా హరించుకుపోతుండటం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. రానున్న రోజుల్లోనైనా వాతావరణం అనుకూలించి భారీ వర్షాలు కురిస్తేనే రాష్ట్రం ఈ తాగునీటి గండం నుంచి గట్టెక్కే అవకాశం ఉంది.



# బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన పోక్సో కేసులో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథకు లీగల్ పరంగా పెద్ద ఉపశమనం లభించింది. భగీరథ్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు గురువారం ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న అనంతరం హైకోర్టు తుది తీర్పును ప్రకటించారు. రూ.1 లక్ష చొప్పున రెండు వ్యక్తిగత పూచీకత్తులు సమర్పించాలని, కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆదేశిస్తూ భగీరథ్‌కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారు. అంతకుముందు పరీక్షలు రాసేందుకు లోయర్ కోర్టు వారం రోజుల పాటు తాత్కాలిక (ఇంటరిమ్) బెయిల్ ఇవ్వగా.. గడువు ముగిసిన తర్వాత ఆయన జూన్ 25న తిరిగి జైలులో లొంగిపోయారు. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.

**మే 16న అరెస్ట్..**

మైనర్ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దర్యాప్తు చేపట్టిన సైబరాబాద్ పోలీసులు మే 16వ తేదీన భగీరథను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. అప్పటి నుంచి ఆయన చర్లపల్లి కేంద్ర జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో దాదాపు 49 రోజులకు పైగా జైలు శిక్ష అనుభవించిన తరుణంలో, పోలీసుల దర్యాప్తు కూడా ముగింపు దశకు చేరినందున బెయిల్ మంజూరు చేయాలని భగీరథ్ తరఫు సీనియర్ న్యాయవాదులు కోర్టును కోరారు. కాగా, నిందితుడికి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ బాధితురాలి తరఫు న్యాయవాదులు, ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. హైకోర్టు నిబంధనలతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది.

# సింగరేణి బకాయిలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తాం



**న్యూఢిల్లీ:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ కౌంటర్ ఇచ్చారు. తాడిచర్ల-2 గని కేటాయింపు పూర్తిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషి ఫలితమేనని అన్నారు. యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ తాడిచర్ల-2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించలేకపోయిందని విమర్శించారు. సింగరేణికి మీరేం చేశారని భట్టి విక్రమార్కను ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డగా, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోదీని ఒప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ గనిని సింగరేణికి కేటాయింపునకు కృషి చేశారని పేర్కొన్నారు. తాడిచర్ల గని కేటాయింపును సింగరేణి కార్మిక సంఘాలు స్వాగతిస్తూ ప్రధాని మోదీ, కిషన్ రెడ్డికి పాలాభిషేకాలు చేస్తున్నాయని తెలిపారు. కార్మికుల్లో వ్యక్తమవుతున్న ఆనందాన్ని, బీజేపీకి వస్తున్న ప్రజాదరణను కాంగ్రెస్ సహించలేకపోతుందన్నారు.సింగరేణి ఆర్థిక పరిస్థితిపై కూడా పాయల శంకర్ తీవ్ర విమర్శలు చేశారు. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిపై రూ.32 వేల కోట్ల బకాయిలు మోపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో రూ.22 వేల కోట్ల బకాయిలు పెట్టిందని అన్నారు. మొత్తం రూ.55 వేల కోట్ల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులు ఈ రెండు పార్టీల నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయిలను ఎప్పుడు, ఎలా చెల్లిస్తుందో స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు.సింగరేణిలో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని, సంస్థ వ్యవహారాల్లో కేంద్రం మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన 51 శాతం వాటా పేరుతో సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల శంకర్ పేర్కొన్నారు.

# ప్రీ-ప్రైమరీ స్కూళ్లలో టెండర్లకు తూట్లు..

**జోగులాంబ గద్వాల ప్రతినిధి/ వనపర్తి,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పూర్వ ప్రాథమిక (ప్రీ-ప్రైమరీ) పాఠశాలల నిర్వహణ ఉమ్మడి పాలమూరు జిల్లాలో వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. పసిపిల్లల భవిష్యత్తుకు పునాది వేయాల్సిన చోట.. నిబంధనలను బేఖాతరు చేస్తూ నిధుల దుర్వినియోగానికి తెరలేపినట్లు తెలుస్తోంది. చిన్నారులకు అవసరమైన లేవీ సామగ్రి, బోధనా పరికరాల కొనుగోలులో టెండర్ల ప్రక్రియను తుంగలో తొక్కి, ఒకే ఒక్క ప్రైవేటు కంపెనీకి పనులను అప్పగించేందుకు తెరవెనుక పెద్ద ఎత్తున చక్రం తిప్పినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**లక్షల నిధులు.. లక్ష్యాలు వేరేనా?**

చిన్నారులు ఆటపాటలతో పాటు అక్షరాలను సులువుగా నేర్చుకునేలా.. ప్రతి ప్రీ-ప్రైమరీ పాఠశాలకూ ప్రభుత్వం రూ. లక్ష చొప్పున నిధులను మంజూరు చేసింది. ఇందులో అక్షరాలు, బొమ్మల చార్టుల కోసం రూ. 40 వేలు, శారీరక కండరాల బలోపేతానికి (నడక, పరుగు, దూకడం) సంబంధించిన క్రీడా సామగ్రికి రూ. 50 వేలు, ఇతర అవసరాలకు రూ. 10 వేలుగా బడ్జెట్‌ను నిర్దేశించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 85, నాగర్ కర్నూల్‌లో 74, వనపర్తిలో 48, జోగులాంబ గద్వాలలో 41 చొప్పున మొత్తం 248 పాఠశాలలు ఉన్నాయి. అంటే ఉమ్మడి జిల్లా పరిధిలోనే దాదాపు రెండున్నర కోట్ల రూపాయల నిధులు దీనికోసం కేటాయించారు.

**రూ. 5 లక్షలు దాటితే టెండర్ లేదా?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు లేదా ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన ఎలాంటి కొనుగోళ్లయినా రూ. 5 లక్షల వ్యయం దాటితే ఖచ్చితంగా బహిరంగ టెండర్ల ద్వారానే అర్హులను ఎంపిక చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఇదే పద్ధతిని అవలంభించి టెండర్లు ఖరారు చేశారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేటలోనూ అధికారులు నిబంధనల ప్రకారమే వ్యవహరించారు. కానీ, మిగిలిన నాలుగు జిల్లాల అధికారులకు ఈ రూల్స్ వర్తించవా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కో జిల్లాలో రూ. 41 లక్షల నుంచి రూ. 85 లక్షల వరకు బడ్జెట్ ఉన్నప్పటికీ కనీసం ప్రకటన కూడా ఇవ్వకుండా రహస్యంగా ఒక ప్రైవేటు సంస్థకు పనులు కట్టబెట్టడం వెనుక మతలబు ఏమిటనే విమర్శలు వస్తున్నాయి.

**చేతులు మారుతున్న కోట్లు..**

టెండర్లు పిలవకపోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడమే కాకుండా పెద్ద ఎత్తున అవినీతి చోటుచేసుకునే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకే కంపెనీకి లాభం చేకూర్చేలా అధికారులు వ్యవహరించడం వెనుక పెద్దల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**తక్షణమే విచారణ జరపాలి**

పసిపిల్లల చదువులతో ముడిపడి ఉన్న ఈ కొనుగోళ్ల వ్యవహారంలో నాణ్యతా ప్రమాణాలు లోపిస్తే చిన్నారుల భద్రతకే ప్రమాదమని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ప్రైవేటు సంస్థకు అప్పగించిన కాంట్రాక్టును రద్దు చేయాలని, నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి పారదర్శకంగా అర్హులకు మాత్రమే పనులు అప్పగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




# ఖమ్మం-II ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ

**ఖమ్మం,ఫ్లాష్ ఇండియా :** ఖమ్మం-II ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. చంద్రమోహన్, ఎస్‌ఐలు, సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాల నియంత్రణకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గుడుంబా తయారీ, బెల్లం అక్రమ రవాణా వంటి ఎక్సైజ్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజల సహకారంతో ఎక్సైజ్ నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు కృషి చేయాలని అధికారులు సూచించారు.



# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం, తుంగపాడు గ్రామాలతో పాటు దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ బూత్‌లను సందర్శించిన ఎమ్మెల్యే ఓటరు నమోదు, వివరాల సవరణ, కొత్త దరఖాస్తుల స్వీకరణ, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన తదితర ప్రక్రియలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులతో (బీఎల్ఓలు) మాట్లాడిన ఎమ్మెల్యే, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని తెలిపారు. అదేవిధంగా, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా ఎన్నికల ప్రక్రియకు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమం



**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** తలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో (ఎస్ ఐ ఆర్) ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ బిఎల్వోల తో లతో కలిసి (ఎస్ ఐ ఆర్) ఫారమ్‌లను ఓటర్లకు అందజే శారు. ఈ సందర్భంగా సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు. ఫారమ్‌ల నింపడంలో ఎటువంటి సందేహాలు ఉన్నా, బిఎల్వో లను సంప్రదించాలని కోరారు. ప్రతి ఇంటికీ చేరుకుని పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని గ్రామంలోని ప్రతి ఓటరు ఈ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పంచాయతీ సెక్రెటరీ సత్యం గారు నాయకులు, ఓటర్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**బోడుప్పల్,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** బోడుప్పల్ డివిజన్ పరిధిలో అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ ముఖ్యంగా హాజరై ఇంద్ర మేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారం కావడం ఎంతో ఆనందదాయకమైన విష-యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆయనపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేష్ యాదవ్, రహీమ్‌తో పాటు స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడిసెలు లేని గ్రామాలు తీర్చిదిద్దడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం



మిషన్ భగీరథ రాష్ట మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**తలకొండ పల్లి ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం జరుపుల తండా గ్రామ పంచాయతీకి చెందిన జర్పుల నరేష్. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఫినిషింగ్ కొరకు సిమెంట్ అందజేశారు . తన ఇంటి నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా ఫినిషింగ్ కొరకు సిమెంట్ అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోలి మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్. తదితరులు పాల్గొన్నారు



## జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మిర్యాలగూడ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఆరోరా,సినాప్స్ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేష్ తేజ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై 78 లక్షల విద్యార్థుల సభ్యత్వం తో ప్రపంచములోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఉ ంది. తెలంగాణ ఉద్యమంలో ఎబివిపి ప్రతి గడపను తట్టి తెలంగాణ ఉద్యమం యొక్కప్రాధాన్యతను తెలియజేసి తెలంగాణ మహా పాదయాత్ర,రణభేరి,తెలంగాణకు హరితహారం వంటి ఎన్నో కార్యక్రమాలలో విద్యార్థి పరిషత్ పాత్ర కీలకం అని జాతీయవాద వ్యక్తి నిర్మాణ సిద్ధాంతం పల్లె పల్లెలో ప్రతి ఇంటిలో విస్తరించిందని అన్నారు. భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఎబివిపి 78 సంవత్సరాలుగా చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలోవంశీ,సాయి,వరుణ్,ధనుష్ ,నాగరాజు,అజయ్ లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్య, బావమరిదిపై కత్తితో దాడి.. భర్త అరెస్ట్

**మద్దూరు,ఫ్లాష్ ఇండియా :** భార్య, బావమరిదిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఎం.డి. ఆసిఫ్ గురువారం తెలిపారు. ధూళిమిట్ట మండలం జాలపల్లి గ్రామానికి చెందిన బందారం రమేష్ ఈ నెల 15న తన భార్య, పిల్లలను కొట్టినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న భార్య తల్లి, బావమరిది తాళ్లపల్లి ప్రతాప్ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు జాలపల్లి గ్రామానికి వెళ్లగా, వారిపై రమేష్ కత్తితో దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై తాళ్లపల్లి ప్రతాప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బందారం రమేష్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామని, అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఎం.డి. ఆసిఫ్ వెల్లడించారు.

# మేడిపల్లి లయన్స్ క్లబ్ నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ




**మేడిపల్లి,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** మేడిపల్లిలోని కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రాజోజు నరసింహా చారి అధ్యక్షత వహించారు. డిస్ట్రిక్ట్ 320F, రీజియన్-6, జోనల్ చైర్‌పర్సన్ లయన్ వేముల నాదం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదగాలని" ఆకాంక్షించారు. లయన్స్ క్లబ్ సమాజ సేవకు ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లయన్ మేకల మల్లేశం,లయన్ లావణ్య,లయన్ సోమేశ్వర్,లయన్ సావిత్రి,లయన్ దుర్గ,లయన్ పల్లె బాలరాజు,కోశాధికారి లయన్ మహేందర్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రధాన కార్యదర్శి లయన్ మేకల మల్లేశం ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మేడిపల్లి లయన్స్ క్లబ్ తరఫున విద్య, వైద్యం, సేవా రంగాల్లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# స్కాలర్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విద్యార్థుల హక్కు




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు 1000మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి పాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలు క్షణాల్లో పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ,ఎస్టీ,బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులను చదువులకు దూరం చేయడం కోసం కంకణం కట్టుకుందన్నారు. గత ఆరు సంవత్సరాలుగా రాష్ట్రంలో 10,500 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉ ంది ఒకపక్క హైకోర్టు ప్రభుత్వంపై మొట్టి కాయలు వేస్తున్న ప్రభుత్వం లో ఎలాంటి చలనం లేదని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే ఉన్న విద్యాశాఖ పరిస్థితి ఇలా ఉంటే మిగతా శాఖల పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని పేపర్లలలో ప్రకటనలు ఇచ్చారు తప్ప విద్యార్థుల కడుపు నింపలేదని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పాలక ప్రభుత్వాల బిక్ష కాదని విద్యార్థుల హక్కుని డిమాండ్ చేశారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్, కుర్ర సైదా నాయక్ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్,వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, గర్ల్స్ కమిటీ సభ్యులు రెమడాల లోహి,రెమడాల ఝాన్సీ,బన్ని,మణి,సూర్య తదితరులు పాల్గొన్నారు.



# కరకట్ట సందర్శించిన ప్రత్యేక కమిటీ

**భద్రాచలం,ఫ్లాష్ ఇండియా :** భద్రాచలం పట్టణం గోదావరి వరద ముంపుకు గురికాకుండా చర్యలు చేపట్టేందుకు సి డబ్ల్యూ సి సంస్థ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లతో ఒక ప్రత్యేక కమిటీ ని నియమించింది. ఈ కమిటీ గురువారం కరకట్ట స్లూయిజ్ పాయింట్స్ పరిశీలించింది. గోదావరి 40 అడుగులు దాటితే కరకట్టకు ఉన్న స్లూయిజ్ లు లీక్ అయి గోదావరి నీరు పట్టణంలోకి ప్రవేశించి పలు కాలనీలు వరద ముంపుకు గురవుతాయి. గోదావరి ఉధృతంగా ప్రవహించినప్పుడు, పట్టణంలోని వర్షపు నీరు గోదావరిలోకి వెళ్ళడానికి బాహుబలి మోటార్ల ద్వారా నీటిని గోదావరిలోకి పంప్ చేస్తారు. అయితే కరకట్టకు ఉన్న స్లూయిజ్ లను వరదలకు ముందే ప్రతి సంవత్సరం మరమ్మతులు చేసినా... వరదలు సమ-యంలో గోదావరి నీరు లీక్ అయి పట్టణంలోకి ప్రవేశిస్తుంది. భద్రాచలం ప్రాంతంలో కరకట్టకు 8 స్లూయిజ్ లు ఉ ండగా, ఆంధ్ర ప్రాంతం ఎటపాక వైపు రెండు స్లూయిజ్ లు ఉన్నాయి. ఈ స్లూయిజ్ లను ప్రత్యేక కమిటీ పరిశీలించి తక్షణ పనులు ఏం చేపట్టాలో ఒక నివేదిక తయారు చేసి సి డబ్ల్యూ సి కి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.

**కరకట్టను గాలికి వదిలేసిన ఆంధ్ర ప్రభుత్వం**

భద్రాచలం పట్టణానికి ఆనుకుని ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కరకట్ట రక్షణ చర్యలను ఆంధ్ర ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. కరకట్ట రక్షణ గోడ విరిగి పడి సంవత్సరం అవుతున్నా... ఇంతవరకు స్పందించలేదు. కరకట్ట స్లూయిజ్ లు మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో గోదావరి 36 అడుగులకు చేరుకుంటే, కరకట్ట స్లూయిజ్ లు లీక్ అయి వరద నీరు భద్రాచలం ప్రాంతం వైపుకు రావడంతో పట్టణంలోని పలు ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్నాయి. వరద నీరు గోదావరి లోకి ఎత్తి పోయడానికి ఆంధ్ర కరకట్ట ప్రాంతంలో కనీసం విద్యుత్ సౌకర్యం కూడా లేదు. దీంతో వరదలు సమయంలో ఆయిల్ ఇంజన్ ల ద్వారా నీరు ఎత్తి పోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆంధ్ర అధికారుల అలసత్వం భద్రాచలం పట్టణానికి శాపంగా మారింది. ఆంధ్ర వైపు ఉన్న కరకట్టకు మరమ్మతులు నిర్వహించాలని భద్రాచలం ఇరిగేషన్ అధికారులు అనేకసార్లు ఆంధ్ర అధికారులకు లేఖలు పంపినా ఫలితం లేకుండా పోయింది. మంత్రి తుమ్మల నాగేశ్వరావు సైతం ఈ సమస్యను ఆంధ్ర అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా.. వారిలో చలనం లేదు. గురువారం కరకట్ట పరిశీలిచిన కమిటీలో ఆంధ్ర అధికారులు కూడా ఉండటంతో, కమిటీ దృష్టికి భద్రాచలం ఇరిగేషన్ అధికారులు ఆంధ్ర సైడ్ కరకట్ట దుస్థితిని తీసుకుని వెళ్లారు.

## మొలకెత్తని సోయా.. ధర్నాకు దిగిన రైతులు..!



**కుబీర్,ఫ్లాష్ ఇండియా :** సర్వే ప్రక్రియ పరిశీలన కోసం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం కుబీర్ మండలానికి వచ్చిన విషయం తెలుసుకున్న మొలకెత్తని సోయా రైతులు వివేకానంద చౌరస్తా వద్ద ధర్నాకు దిగారు. కలెక్టర్ తిరిగి వెళ్లే సమయంలో రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకుని కొద్దిసేపు తన వాహనాన్ని ఆపించారు. అనంతరం రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సాగు సమయం మించిపోతుండటంతో మళ్లీ విత్తనాలు వేసినా దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల విత్తనాల స్థానంలో నగదు రూపంలోనే పరిహారం అందించాలని కోరారు. పరిహారం అందించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, విత్తనాల నాణ్యతను పరీక్షించేందుకు నమూనాలను ప్రయోగశాలకు (ల్యాబ్) పంపించామని, నివేదిక వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలని మండల వ్యవసాయ అధికారిణి (ఏఈఓ) సారికను ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత విత్తనాల కంపెనీ నిర్లక్ష్యంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.




# వైస్ కెప్టెన్‌పై పీక్స్‌లో ఒత్తిడి..

ఇంగ్లాండ్ పర్యటనలో వరుస పరాజయాలతో సతమతమవుతున్న టీమిండియాకు నేటి మ్యాచ్ అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో అందరి కళ్లు యువ బ్యాటర్, వైస్ కెప్టెన్ తెలుగు తేజం తిలక్ వర్మపైనే నిలిచాయి. నేటి మ్యాచ్‌లో అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేక బెంచ్‌కే పరిమితం చేస్తారా? అనే అంశం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. టీ20 వరల్డ్ కప్ తర్వాత వైస్ కెప్టెన్‌గా ప్రమోషన్ పొందిన ఈ హైదరాబాద్ స్టార్, ప్రస్తుతం యూకే పర్యటనలో ఫామ్ కోసం తీవ్రంగా పోరాడుతున్నాడు. ఈ టూర్‌లో ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ మినహా, మిగిలిన ఐదు ఇన్నింగ్స్‌లలో కనీసం 20 పరుగుల మార్కును కూడా దాటలేకపోవడం అతనిపై ఒత్తిడిని పెంచేస్తోంది. ముఖ్యంగా గత మ్యాచ్‌లో కేవలం 3 పరుగులకే స్టంపింగ్ అవుట్ అవ్వడం తిలక్ స్థానాన్ని ప్రశ్నార్థకం చేసింది. అయితే తిలక్ వర్మ ఫామ్ కోల్పోవడానికి అతని బ్యాటింగ్ ఆర్డర్ మార్చడమే ప్రధాన కారణమనే వాదనలు సైతం గట్టిగా వినిపిస్తున్నాయి. నిజానికి నంబర్ 3 స్థానంలో అద్భుతంగా రాణించే తిలక్‌ను, ఇషాన్ కిషన్‌ను టాప్ ఆర్డర్‌లో చేర్చడం కోసం కింది స్థానాలకు నెట్టడం ఆటను దెబ్బతీసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో టీ20లో భారత్ ఘోర పరాజయం చవిచూడటంతో, తిలక్ వర్మ స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శామ్సన్‌ను తిరిగి జట్టులోకి తీసుకురావాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. కానీ, కేవలం మార్పుల కోసమే జట్టు కాంబినేషన్‌ను మార్చకూడదని మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ హెచ్చరిస్తున్నారు. సంజును జట్టులోకి తెస్తే టాప్-3లోనే ఆడించాలని, మిడిల్ ఆర్డర్‌లో పంపిస్తే ఆశించిన ఫలితాలు రావని ఆయన స్పష్టం చేశారు. గణాంకాల ప్రకారం కూడా సంజుకు లోయర్ ఆర్డర్‌లో దారుణమైన రికార్డు ఉంది. ఒకవేళ సంజును టాప్ ఆర్డర్‌లో ఆడించలేని పక్షంలో, తిలక్ వర్మకే మరో అవకాశం ఇచ్చి ప్రస్తుత బ్యాటింగ్ లైనప్‌తోనే ముందుకు వెళ్లడం మంచిదని నాయర్ సూచిస్తున్నారు. అటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సైతం జట్టు వైఫల్యానికి ఆటగాళ్ల ఫామ్ కంటే ఇక్కడి పిచ్ పరిస్థితులను, వాతావరణాన్ని అంచనా వేయడంలో విఫలం కావడమే కారణమని ఒప్పుకున్నారు. వరుస ఓటములతో కంగారు పడి నిర్ణయాలు తీసుకోకుండా, పరిస్థితులకు అలవాటు పడటంపైనే మేనేజ్‌మెంట్ దృష్టి పెట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో తిలక్ వర్మ తన సహజ సిద్ధమైన స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఫామ్ అందుకుంటాడా, లేక సంజు శామ్సన్ కోసం త్యాగం చేయక తప్పదా అనేది నేటి మ్యాచ్‌తో తేలిపోనుంది.




ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 125 పరుగుల తేడాతో భారత్‌ను ఘోరంగా ఓడించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో ఆర్చర్ 29 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, జోష్ టంగ్ 4 వికెట్లతో చెలరేగడంతో 202 పరుగుల లక్ష్యంతో

## "ఇది ఐపీఎల్ కాదు"..

బరిలోకి దిగిన భారత్ కేవలం 76 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆర్చర్ మాట్లాడుతూ.. ఐపీఎల్‌లో భారత బ్యాటర్లను ఎదుర్కోవడానికి, ఇక్కడ బౌలింగ్ చేయడానికి ఉన్న తేడాను వివరించాడు. "ఇది ఐపీఎల్ కాదు" అనే అర్థం వచ్చేలా మాట్లాడాడు. ఐపీఎల్‌లో బ్యాటర్లకు అనుకూలంగా ఉండే ఫ్లాట్ పిచ్‌లు, చిన్న బౌండరీలపై పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్‌లో ముఖ్యంగా ఐపీఎల్‌లో బ్యాటింగ్‌కు అనుకూలించే వికెట్లపై బౌలింగ్ చేసిన తర్వాత.. ఇంగ్లాండ్ వాతావరణంలో బౌలింగ్ చేయడం మళ్లీ తమకు నార్మల్ అనిపిస్తోందని ఆర్చర్ వ్యాఖ్యానించాడు. "ఇక్కడికి వచ్చాక పరిస్థితులు మళ్లీ మాకు సాధారణ స్థితికి వచ్చినట్లు అనిపిస్తోంది. ఇంగ్లాండ్‌లో మంచి లెంగ్త్‌తో నేరుగా బంతులు వేయడానికి ప్రయత్నిస్తే సరిపోతుంది. కానీ ఇండియాలో పిచ్‌లు బ్యాటింగ్‌కు చాలా ఈజీగా ఉంటాయి, బౌండరీలు కూడా చాలా చిన్నవిగా ఉంటాయి. అందుకే అక్కడ బౌలర్లు చాలా చాలా జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఇంగ్లాండ్‌లో మాత్రం బౌలర్లకు తప్పులు సరిదిద్దుకునే అవకాశం కాస్త ఎక్కువగా ఉంటుంది" అని ఆర్చర్ అన్నాడు. ఇంగ్లాండ్ వాతావరణానికి, ఐపీఎల్‌కు ఉన్న వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతూ.. ట్రెంట్ బ్రిడ్జ్ పిచ్‌పై 201 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం ఏ జట్టుకైనా కష్టమేనని ఆర్చర్ అభిప్రాయపడ్డాడు. "ఐపీఎల్‌లో కొన్నిసార్లు 200 పరుగులు చేసినా గెలుస్తామన్న నమ్మకం ఉండదు. కానీ ఈ వికెట్‌పై 201 పరుగులు బోర్డుపై ఉన్నప్పుడు.. మేము పూర్తిగా ధీమాగా ఉన్నామని చెప్పలేను కానీ, దీనిని ఛేదించాలంటే మాత్రం ఎవరో ఒకరు చాలా స్పెషల్ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంటుందని నాకు తెలుసు. మా బౌలర్లందరూ వికెట్లు తీసి జట్టు విజయానికి సమిష్టిగా కృషి చేయడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నాడు. ఇక, ఐర్లాండ్ పర్యటనలో టీ20 సిరీస్ ఓడిపోయిన శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని యంగ్ టీమిండియా.. ఇప్పుడు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లోనూ 2-0తో వెనుకబడింది. ఈ మ్యాచ్‌లో ఆర్చర్, జోష్ టంగ్ ఇద్దరూ 144 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేస్తూ ఎక్స్‌ట్రా బౌన్స్‌తో భారత బ్యాటింగ్‌ను కోలుకోకుండా దెబ్బతీశారు. అయితే తమ వేగం కంటే క్రమశిక్షణతో బౌలింగ్ చేయడమే వికెట్లు తెచ్చిపెట్టిందని ఆర్చర్ అన్నాడు.

# 'దాదా'కు ఊహించని గిఫ్ట్ ఇచ్చిన ఐసీసీ..

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, 'దాదా' సౌరవ్ గంగూలీ తన 54వ పుట్టినరోజున ఒక అరుదైన, అత్యున్నత గౌరవాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆయనను ప్రతిష్టాత్మకమైన 'హాల్ ఆఫ్ ఫేమ్' జాబితాలోకి చేర్చింది. ఈ ఘనత సాధించిన 12వ భారతీయ క్రికెటర్‌గా, అలాగే 10వ పురుష క్రికెటర్‌గా గంగూలీ రికార్డు సృష్టించారు.

**గంగూలీ భావోద్వేగం..**

ఈ గౌరవం దక్కడంపై గంగూలీ హర్షం వ్యక్తం చేశారు. ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "నన్ను హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చినందుకు ఐసీసీకి, ఛైర్మన్ జై షాకు ధన్యవాదాలు. క్రికెట్ ప్రపంచంలోని గొప్ప దిగ్గజాల సరసన నిలవడం నాకు దక్కిన పెద్ద గౌరవం, గర్వకారణం" అని పేర్కొన్నారు.

**గతంలో ఈ గౌరవం అందుకున్న భారతీయులు..**



గంగూలీ కంటే ముందు భారత్ నుండి సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, బిషన్ సింగ్ బేడీ (వీరు ముగ్గురు 2009లో మొదటగా ఎంపికయ్యారు), సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రావిడ్, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే, ఎంఎస్ ధోనిలతో పాటు మహిళా క్రికెటర్లు డయానా ఎదుల్జీ, నీతూ డేవిడ్‌లు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. 1992 నుండి 2007 వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఉన్న గంగూలీ, భారత్ తరఫున ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించారు. టెస్ట్ క్రికెట్ లో.. 113 మ్యాచ్‌ల్లో 16 శతకాలతో 7,212 రన్స్ చేశారు. 32 వికెట్లు తీశారు. వన్డే క్రికెట్ లో.. 311 మ్యాచ్‌ల్లో 22 శతకాలతో 11,363 రన్స్ చేశారు. 100 వికెట్లు పడగొట్టారు. 2000 నుండి 2005 వరకు భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన గంగూలీ, మ్యాచ్ ఫిక్సింగ్ కష్టాల్లో ఉన్న జట్టును విజయపథంలో నడిపించారు. ముఖ్యంగా విదేశాల్లో భారత్ గెలవగలదనే దూకుడును నేర్పించారు. ఆయన నేతృత్వంలోనే టీమిండియా 2002లో నాట్‌వెస్ట్ సిరీస్ గెలవడం, 2003 వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరడం విశేషం. ఆటగాడిగానే కాకుండా 2019-2022 వరకు ఆయన బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు.



## ధోనీ క్రేజ్ మాములుగా లేదుగా..

మహేంద్ర సింగ్ ధోని 45వ వసంతంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. క్రీడా చరిత్రలో అత్యంత స్ఫూర్తిదాయకమైన ప్రయాణాలలో ధోనిది ఒకటి. రైల్వే స్టేషన్ లో టికెట్ కలెక్టర్ గా పనిచేసిన ఆయన.. ఆ తర్వాత భారత జట్టులోకి వచ్చి, కెప్టెన్ గా ఎదిగారు. అదే సమయంలో మూడు ఐసీసీ ట్రోఫీలు కూడా భారత జట్టుకు అందించి చరిత్ర సృష్టించారు ధోని. మంగళవారం ఆయన పుట్టినరోజు కావడంతో అంతర్జాతీయ క్రికెటర్లు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే ధోని పుట్టినరోజు గురించి FIFA వరల్డ్ కప్ అఫీషియల్ హ్యాండిల్ ఇన్ స్టాలో స్పెషల్ పోస్ట్ చేసింది. వరల్డ్ కప్ లో ప్రస్తుత స్టార్ ప్లేయర్స్ మెస్సీ, ఎంబాపె, హాలాండ్ తలో ఏడు గోల్స్ తో టాప్ లో ఉన్నారు. 7 గోల్స్, తలా ఫర్ ఏ రీజన్ అంటూ వారి ఫోటోతో పోస్టర్ షేర్ చేసింది ఫిఫా వరల్డ్ కప్. హ్యాపీ తలా డే అనే క్యాప్షన్ ఇచ్చింది. మరోవైపు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ కూడా సోషల్ మీడియా వేదికగా మహేంద్రసింగ్ ధోనీకి శుభాకాంక్షలు తెలిపారు.

# బిజినెస్




## నష్టాల నుంచి కోలుకున్న సూచీలు..

బుధవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కోలుకున్నాయి. లాభాలతో ప్రారంభమయ్యాయి. కనిష్ఠాల వద్ద మదుపర్లు కొనుగోళ్లు మొగ్గుచూపడంతో సూచీలు లాభాల బాట పట్టాయి. వరుసగా ఆరో రోజైన బుధవారం కూడా విదేశీ మదుపర్లు రూ.1963 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయడం సానుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాల్లో కదలాడుతున్నాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 95.55గా ఉంది. గత సెషన్ ముగింపు (76,503)తో పోల్చుకుంటే గురువారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత భారీగా పుంజుకుంది. ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 548 పాయింట్ల లాభంతో 77,052 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 172 పాయింట్ల లాభంతో 24,054 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో కల్యాణ్ జువెల్లర్స్, స్విగ్గీ, డిక్సన్ టెక్నాలజీస్, ఎటర్నల్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఇన్ఫోసిస్, నాల్కో, పాలీక్యాబ్, సోలార్ ఇండస్ట్రీస్, కేఈఐ ఇండస్ట్రీస్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 540 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 719 పాయింట్ల లాభంతో ఉంది.




## గేమ్ ఛేంజింగ్ ప్లాన్..

దేశంలోని టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో వినియోగదారుల కోసం మరో బడ్జెట్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. కేవలం రూ.55తో 30 రోజుల వ్యాలిడిటీ కలిగిన కొత్త JioTV Pro Packను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్ లోని జీఅశీం యాప్ ద్వారా 1,000కిపైగా లైవ్ టీవీ ఛానెల్స్ ను చూడవచ్చు. ఈ కొత్త JioTV Pro Pack ద్వారా 16కు పైగా భారతీయ భాషల్లో ప్రసారమయ్యే 1,000కిపైగా టీవీ ఛానెల్స్ అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా 150కు పైగా ప్రీమియం ఛానెల్స్ ను కూడా ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా వీక్షించవచ్చు. ఈ ప్లాన్‌లో స్టార్‌ప్లస్ హెచ్‌డి, కలర్స్ హెచ్‌డి, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్ టెలివిజన్ హెచ్‌డి, డిస్కవరీ, యానిమల్ ప్లానెట్ వంటి ప్రముఖ ప్రీమియం ఛానెల్స్ అందుబాటులో ఉంటాయి. అలాగే జియోస్టార్, సోనీ ఎంటర్‌టైన్‌మెంట్, సన్ టీవీ నెట్‌వర్క్, వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, ఈటీవీ వంటి ప్రముఖ బ్రాడ్‌కాస్టర్లకు చెందిన వినోద ఛానెల్స్ కూడా ఇందులో భాగంగా ఉంటాయి. అయితే జియోస్టార్, సోనీకు చెందిన లైవ్ స్పోర్ట్స్ ఛానెల్స్ మాత్రం ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉండవు. రూ.55 JioTV Pro Pack పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూపొందించిన ప్లాన్ మాత్రమే. ఇందులో వాయిస్ కాల్స్, మొబైల్ డేటా లేదా SMS ప్రయోజనాలు ఉండవు. ఇప్పటికే యాక్టివ్ జియో ప్రీపెయిడ్ లేదా పోస్ట్‌పెయిడ్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు ఈ ప్లాన్‌ను అదనంగా రీచార్జ్ చేసుకోవచ్చు. ఈ ప్లాన్‌కు ప్రత్యేకంగా ఎలాంటి యాక్టివేషన్ చేయాల్సిన అవసరం లేదని జియో తెలిపింది. రూ.55తో రీచార్జ్ చేసిన వెంటనే వినియోగదారులు జీఅశీం యాప్‌ను ఓపెన్ చేసి, తమ జియో మొబైల్ నంబర్‌తో లాగిన్ అయితే చాలు. రీచార్జ్ పూర్తికాగానే అన్ని ప్రీమియం ఛానెల్స్ ఆటోమేటిక్‌గా అందుబాటులోకి వస్తాయి.

**ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లకు:**

ఈ JioTV Pro Packను జియో ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ వినియోగదారులందరూ ఉపయోగించుకోవచ్చు. ఒకేసారి ఒక మొబైల్ డివైస్‌లో మాత్రమే ఈ సబ్‌స్క్రిప్షన్ పనిచేస్తుంది. అలాగే ఈ ప్లాన్‌ను ముందుగానే పలుమార్లు రీచార్జ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. ఒక ప్లాన్ గడువు ముగిసిన తర్వాత తదుపరి రీచార్జ్ ఆటోమేటిక్‌గా యాక్టివేట్ అవుతుంది. తక్కువ ధరలో వందలాది ప్రీమియం టీవీ ఛానెల్స్‌ను మొబైల్‌లోనే వీక్షించాలనుకునే జియో వినియోగదారులకు ఈ రూ.55 ప్యాక్ మంచి ఎంపికగా నిలవనుంది.


## ఏఐ టాలెంట్ కోసం పెరిగిన పోటీ



భారత్‌లో రిటైల్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కు బెంగళూరు ఏఐ హబ్‌గా మారుతోంది. టీమ్‌లీజ్ డిజిటల్ తాజా నివేదిక ప్రకారం, దేశంలోని మొత్తం ఏఐ ప్రొఫెషనల్స్‌లో 30.6 శాతం మంది, అంటే దాదాపు 83,900 మంది బెంగళూరులోనే ఉన్నారు. రిటైల్ జీసీసీల్లో పనిచేస్తున్న ఏఐ ప్రొఫెషనల్స్‌లో అయితే 54 శాతం మంది, అంటే సుమారు 4,200 మంది ఒక్క బెంగళూరులోనే ఉండటం గమనార్హం. బెంగళూరు తర్వాత ఢిల్లీ-ఎన్‌సీఆర్, హైదరాబాద్ ఏఐ టాలెంట్ పరంగా అగ్రస్థానాల్లో ఉన్నాయి. గతేడాదిలో రిటైల్ జీసీసీలు 28,500 మంది ప్రొఫెషనల్స్‌ను నియమించుకున్నప్పటికీ, వారిలో 90 శాతం మంది ఇతర రంగాల నుంచి వచ్చిన వారే కావడం ఈ విభాగంలో స్కిల్స్ కలిగిన టాలెంట్‌కు ఉన్న డిమాండ్‌ను సూచిస్తోంది. అయితే ఏఐ వినియోగం వేగంగా పెరుగుతున్నా, అనుభవజ్ఞుల కొరత మాత్రం పరిశ్రమకు పెద్ద సవాలుగా మారుతోంది. దేశంలోని 180 జీసీసీల్లో ఎనిమిదేళ్లకు పైగా ఏఐ అనుభవం ఉన్న ప్రొఫెషనల్స్ కేవలం 320 మంది మాత్రమే ఉన్నారని నివేదిక వెల్లడించింది. దీంతో ఏఐ టాలెంట్ కోసం జీసీసీలు ఐటీ, ప్రొడక్ట్ కంపెనీలు, కన్సల్టింగ్ సంస్థలు, బీఎఫ్ఎస్ఐ రంగాల్లో తీవ్ర పోటీ నెలకొంది. దీనివల్ల 3-6 ఏళ్ల అనుభవం ఉన్న ఏఐ, మెషీన్ లెర్నింగ్ ప్రొఫెషనల్స్ ఏడాదికి మీడియం శాలరీ రూ.46 లక్షలకు చేరుకోగా, 15 ఏళ్లకు పైగా అనుభవం, డొమైన్ స్కిల్స్ ఉన్న టాప్ టాలెంట్‌కు రూ.1.2 కోట్లకు పైగా ప్యాకేజీలు అందుతున్నాయని నివేదిక పేర్కొంది.

## తర్వాత గోల్డ్ రివర్స్ గేర్..

**అమెరికా ఇరాన్ మధ్య యుద్ధం మళ్లీ దాదాపుగా మట్టుదటికి వచ్చిన వేళ పరిస్థితులు పూర్తిగా మారిపోతున్నాయి. నిన్న ట్రంప్ ప్రకటనతో స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాలు అల్లకల్లోలం సృష్టించాయి. ప్రస్తుతం ఆ ఆందోళనలు బులియన్ మార్కెట్లను కూడా తాకాయి. గడచిన మూడు రోజులుగా భారీగా తగ్గిన బంగారం ధరలు మళ్లీ తిరిగి పుంజుకుంటున్నాయి. ఈ క్రమంలో వెండి కూడా భారీగానే ప్రభావితం అవుతోంది. షాపింగ్ చేయాలనుకునే తెలుగు ప్రజలు మాత్రం తమ నగరాల్లోని మారిన రేట్లను పరిశీలించటం బెటర్. జూలై 9న బంగారం రేట్లు పెరిగాయి. జూలై 8 కంటే గ్రాముకు 24 క్యారెట్ల బంగారం రేటు దేశవ్యాప్తంగా గ్రాముకు రూ.11 పెరిగింది. దీంతో హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల్లో స్వచ్ఛమైన బంగారం రేటు రూ.14వేల 324గా కొనసాగుతోంది. ఈ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.13వేల 130గా కొనసాగుతోంది. గురువారం రోజున వెండి రేట్ల విషయానికి వస్తే.. జూలై 9, 2026న దేశవ్యాప్తంగా కేజీకి రూ.10వేలు తగ్గింది. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడపలో కేజీ స్వచ్ఛమైన వెండి రేటు కేజీకి ఎలాంటి మార్పు లేకుండా రూ.2లక్షల 45వేలుగా కొనసాగుతోంది. అంటే గ్రాము దాదాపు రూ.245 దగ్గర ఉంది.**






# టీజర్ రిలీజ్ డేట్ ఫిక్స్?

మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ నటి రష్మిక మందన్న తన కెరీర్‌లో ఇంతకుముందెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో 'మైసా' చిత్రంలో కనిపించనుంది. ఈ సినిమాలో ఆమె ప్రధాన పాత్ర పోషిస్తోంది. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమై చాలా రోజులైంది. చిత్రీకరణలో ఎక్కువ భాగం పూర్తైనట్లు సమాచారం. దీంతో ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ నెల 15వ తేదీన టీజర్‌ను విడుదల చేసే అవకాశముంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మరో ఒకటి, రెండు రోజుల్లో వెలువడే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటే ఆ అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పూర్తైన 'చెన్నై లవ్ స్టోరీ'..




కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటిస్తున్న చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ సినిమా జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో చిత్రీకరణను ఇప్పటికే పూర్తిచేసిన చిత్రబృందం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా హీరో, హీరోయిన్ ఇద్దరూ డబ్బింగ్ పనుల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. అలాగే మరోవైపు ట్రైలర్‌ను కూడా సిద్ధం చేస్తున్నట్లు, మరికొద్ది రోజుల్లో దానిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా రన్‌టైమ్ విషయంలో కూడా మేకర్స్ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. దాదాపు మూడు గంటల నిడివితో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విడుదలకు ఇంకా సమయం ఉండటంతో రన్‌టైమ్‌ను తగ్గించే అవకాశాలు ఉన్నాయా లేదా అనేది వేచి చూడాలి. రవి నంబూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సాయి రాజేష్ కథను అందించగా, మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఎస్.కె.ఎన్, సాయి రాజేష్ నిర్మించారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు.

# అల్లు అర్జున్ మూవీని రిజెక్ట్ చేసిన ప్రీతిముకుందన్..

తాజాగా వచ్చిన 'బ్లాస్ట్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకుంది యంగ్ బ్యూటీ ప్రీతి ముకుందన్. మానసికంగా, శారీరకంగా దృఢమైన ఆడపిల్లగా ప్రీతి నటించిన తీరుకు విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు తమిళ రొమాంటిక్ డ్రామా 'హృదయం మురళి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉంది. ఇదిలా ఉంటే.. ఈ యంగ్ హీరోయిన్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో వస్తున్న 'రాకా' సినిమాలో అవకాశం వస్తే రిజెక్ట్ చేసిందట. ఈ విషయాన్ని రాకా డైరెక్టర్ అట్లీ స్వయంగా తెలిపాడు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌కు విచ్చేసిన అట్లీ మాట్లాడుతూ.. 'రాకాలో ఒక కీలక పాత్ర కోసం ఫస్ట్ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించాము. కానీ అప్పటికే ప్రీతి వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో డేట్లు కుదరక అవకాశం వదులుకోవాల్సి వచ్చింది. అనంతరం ఆ పాత్రను నటి ఫెమినా జార్జ్‌కు ఇచ్చాము. అయితే.. ప్రీతి నటనకు నేను పెద్ద అభిమానిని. 'రాకా'తో కలిసి పని చేసే అవకాశం మిస్ అయినా.. భవిష్యత్తులో తప్పకుండా ఆమెతో ఓ సినిమా చేస్తాను' అంటూ చెప్పుకొచ్చాడు అట్లీ.







# 'లెనిన్' సెన్సార్ టాక్..

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' విడుదలకి సిద్ధమవుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ ఫార్మాలిటీస్‌ను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి 'ఖ/గూ' సర్టిఫికేట్‌ను జారీ చేసింది. సినిమా అవుట్‌పుట్ చూసిన సెన్సార్ సభ్యుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. సెన్సార్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా స్క్రీన్‌ప్లే ఎక్కడా ల్యాగ్ లేకుండా చాలా ఫోకస్డ్‌గా సాగుతుంది. సినిమా రన్‌టైమ్ కూడా చాలా క్రిస్ప్‌గా ఉండటం దీనికి పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. ముఖ్యంగా సెకండాఫ్‌లో వచ్చే ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని కథలో వచ్చే ఎమోషనల్ కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని ఇన్‌సైడ్ టాక్. ఇటీవల వచ్చిన పెద్దిలో లాగా ఈ సినిమాలో కూడా షాకింగ్ ట్విస్ట్ ఉండబోతుందట. అఖిల్ మరియు భాగ్యశ్రీ మధ్య కెమిస్ట్రీ బాగుంటుందట. సరికొత్త యాక్షన్ బ్లాక్స్, అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు బిగ్గెస్ట్ స్ట్రెంత్స్‌గా నిలవనున్నాయని తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌కు కనెక్ట్ అయ్యే బలమైన ఎమోషన్స్ కూడా ఇందులో ఉన్నాయి. ప్రస్తుతం ట్రేడ్ వర్గాల్లో 'లెనిన్' సినిమాపై భారీ హైప్ మరియు పాజిటివ్ ఆప్టిమిజం నెలకొంది. ఇండస్ట్రీలో వినిపిస్తున్న ఈ బజ్ గనుక నిజమైతే అఖిల్ అక్కినేని కెరీర్‌కు ఈ చిత్రం ఖచ్చితంగా ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా అఖిల్ కెరీర్ కు కావాల్సిన మాసివ్ బ్రేక్‌థ్రూ లభించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఓటీటీలో ఎంట్రీ ఇచ్చిన పెద్ది..





మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' ఎట్టకేలకు డిజిటల్ స్క్రీన్‌పై సందడి చేస్తోంది. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా థియేట్రికల్ రన్ ముగించుకుని, ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చేసింది. సినిమాలో రామ్ చరణ్ మునుపెన్నడూ చూడని సరికొత్త రగ్గడ్ లుక్ మరియు ఎమోషనల్ బాడీ లాంగ్వేజ్‌తో అదరగొట్టారు. ఒక గ్రామీణ నేపథ్యం కలిగిన క్రీడ చుట్టూ తిరిగే ఈ కథలో భావోద్వేగాలను, స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌ను దర్శకుడు బుచ్చిబాబు సనా డీసెంట్ గా హ్యాండిల్ చేసాడు. జూన్ 4న థియేటర్లలో రిలీజ్ అయినా ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించి ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైన 'పెద్ది' తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, మలయాళం అలాగే హిందీ భాషల్లోనూ స్ట్రీమింగ్ అవుతోంది. రామ్ చరణ్ నటన, ఏఆర్ రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బుచ్చిబాబు మార్క్ ఎమోషన్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. థియేటర్లలో మిస్ అయితే ఈ వీకెండ్‌లో నెట్‌ఫ్లిక్స్‌లో ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాను చూసి ఎంజాయ్ చేయవచ్చు. నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమ్ అవుతున్న పెద్ది ఎలాంటి రెస్పాన్స్ రాబడుతుందో చూడాలి.




# ప్రేమకథ చేయాలని ఉంది

తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్ కోలీవుడ్ స్టార్ హీరో సూర్యపై తనకున్న గాఢమైన అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు నటుడు సూర్య అంటే చాలా ఇష్టమని ఆమె చెప్పారు. ముఖ్యంగా 'సూర్య సన్ ఆఫ్ కృష్ణ' వంటి తమిళ క్లాసిక్ సినిమాలో ఆయన పోషించిన మిలిటరీ ఆఫీసర్ పాత్ర తనను ఎంతగానో ఆకట్టుకుందని ప్రశంసించారు. అంతేకాదు, ఆయనకు ప్రపోజ్ చేయాలని ఉందంటూ ఇంటర్వ్యూలో సరదాగా చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఖచ్చితంగా సూర్య సార్, ధనుష్ సార్‌లతో కలిసి ఒక పూర్తి స్థాయి ప్రేమకథా చిత్రంలో నటించాలని మనస్ఫూర్తిగా అనుకుంటున్నట్లు రుక్మిణి వసంత్ తన మనసులోని మాటను బయటపెట్టారు.

# అందుకే సెలబ్రిటీలంతా ఫ్రీజ్



అప్పట్లో ఇప్పటిలాగా చేతుల్లో స్మార్ట్‌ఫోన్లు, నిరంతరం రికార్డ్ చేసే కెమెరాలు, డిజిటల్ రికార్డింగ్స్ వంటివి ఏమీ ఉండేవి కావని చెప్పారు. రేపు సినిమా రిలీజ్ అవుతుంది అనగా కేవలం ఆ ఆరుగురు వ్యక్తులు మాత్రమే వచ్చి కూర్చునేవాళ్లని, వాళ్లే ఎంతో స్నేహపూర్వకంగా ప్రశ్నలు అడిగేవారని నాగార్జున పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పైగా ఆ రోజుల్లో మీడియా ముందు మాట్లాడటానికి ఎలాంటి భయం కూడా ఉండేది కాదని ఆయన స్పష్టం చేశారు. కానీ, ఇప్పటి పరిస్థితి పూర్తిగా మారిపోయిందని నాగార్జున ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మీడియా ముందు నిలబడి మాట్లాడాలంటేనే మనసులో ఒక రకమైన భయం వేస్తోందని ఆయన చెప్పారు. ఎక్కడ ఏ కెమెరా పెడతారో, ఎవరు ఎలాంటి ప్రశ్న అడుగుతారో, దాన్ని ఎలా ప్రొజెక్ట్ చేస్తారో తెలియని గందరగోళం ఉంటోందని అన్నారు. ఈ విపరీతమైన కెమెరాల నిఘా, ఒత్తిడి వల్లే ప్రస్తుతం సెలబ్రిటీలందరూ మీడియా ముందు అంత ఫ్రీగా ఉండలేకపోతున్నారని, ఎక్కడికక్కడ ఫ్రీజ్ అయిపోయి కనిపిస్తున్నారని నాగార్జున వివరించారు.




Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**